ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

పెద్దపల్లి

16

ఆదివారం 7 జనవరి 2018

శనివారం గరిష్ఠ ఉష్ణోగ్రత 30.0 । కనిష్ఠం 11.2



తప్పిన భారీ గని ప్రమాదం

- ముందస్తు అప్రమత్తతతో 178మందికి తప్పిన ముప్పు
- అకస్మాత్తుగా గనిలో విడుదలైన కార్బన్ మోనాక్సైడ్
- జీఎం పర్యవేక్షణలో పనులు

-గోదావరిఖని

13



గనిలోకి దిగుతున్న రెస్క్యూ సిబ్బంది



విజేత ఇందూ

- సంస్కృతి సంప్రదాయాన్ని ప్రతిబింబించిన ముగ్గులు
- ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ముత్యాల ముగ్గుల పోటీకి విశేష స్పందన
- జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన మహిళలు, యువతులు

-పెద్దపల్లి కల్చరల్

మధ్య పేజీల్లో

మొదటి బహుమతి పొందిన ముగ్గు



వైశ్యభవన్‌లో ముగ్గు పోటీల్లో పాల్గొన్న మహిళలు

అవనిపై విరిసిన హరివిల్లు

ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలో మహిళలు, యువతులు వేసిన ముగ్గులు అవనిపై హరివిల్లును తలపించాయి. 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వర్యంలో టాటా జెమినీ టీ ముత్యాల ముగ్గుల పోటీలు... టేస్ట్ పార్టనర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్ సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు"తోపాటు స్థానిక స్పాన్సర్ టీటీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తానిపర్తి తిరుపతిరావు సహకారంతో పోటీలను నిర్వహించారు. పెద్దపల్లి వైశ్యభవన్‌లో నిర్వహించిన ఈ పోటీలో జిల్లా నలుమూలల నుంచి 88 మంది పాల్గొన్నారు. గోదావరిఖనికి చెందిన సీపెల్లి ఇందూ ప్రథమ, జె పద్మ ద్వితీయ, కాల్వశ్రీరాంపూర్ మండలం కూనారంకు చెందిన బి తార తృతీయ బహుమతి గెలుచుకున్నారు. పాల్గొన్న అందరికీ బహుమతులను అందచేశారు.

మరణంలోనూ ఆమె అనాథనే!

- మృతదేహాన్ని ఇంటికి తీసుకురాకుండానే అంత్యక్రియలు
- ముగిసిన అభాగ్యురాలి శకం
- మారేడుగొండలో కొనసాగుతున్న మూఢనమ్మకాలు

6

అన్నదాత.. సుఖీభవ!

- విద్యార్థుల ఆకలి తీరుస్తున్న ట్రస్టులు
- మధ్యాహ్న భోజనంతో విద్యార్థులకు ఊరట
- జిల్లాలో ఆరు జూనియర్ కళాశాలల్లో అమలు
- మిగతా కళాశాలల్లో దాతల కోసం ఎదురుచూపు

12

ఆదివారం SUNDAY ప్రత్యేకం SPECIAL

గల గల పారే గోదావరి.. నిత్యం మారుమోగే వేదఘోషతో మంత్రపురి క్షేత్రం ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతోంది. విద్యావేత్తలు, మేధావుల నిలయంగా, ప్రత్యేక రుచులను అందించే నలభీములకు ప్రసిద్ధిగా పేరుగాంచింది... ఘనపాటి, క్రమపాటిల చతుర్వేద పారాయణాలు, గుమ్మడికాయ బరడ, మోతీ చూర లడ్డు, చల్లా పులుసులాంటి ప్రత్యేక వంటకాలు తయారు చేయడంలో ఇక్కడి బ్రాహ్మణులు ప్రావీణ్యులు.... అడుగడుగునా ఆలయాలతో విలసిల్లుతున్న మంథనిపై ఆదివారం ప్రత్యేకం... - మంథని

2



గుమ్మడి కాయ బరడ



మోతీ చూర లడు



వంటలు చేస్తున్న నలభీముడు

ఆలయాల హరివిల్లు

నలభీముల పుట్టిల్లు

- గోదావరి తీరాన శారద నిలయంగా నీరాజనం..
- ప్రత్యేక వంటకాలతో పాకశాస్త్ర ప్రావీణ్యులు
- పలు ప్రత్యేకలు మంథని సొంతం



మంథని పట్టణ వ్యూ..

ఆలయాల హరివిల్లు..

ఒక ఊరి కథ

నలభీములకు పుట్టిల్లు

- గోదావరి తీరాన శారద నిలయంగా నీరాజనం..
- పలు ప్రత్యేకతలు మంథని సొంతం

మంథని, జనవరి, 6: గల గల పారే పవిత్ర గోదావరినది.. నిత్యం మారుమోగే వేద ఘోష తో మంత్రపురి క్షేత్రం.. అనాదిగా ఆధ్యాత్మిక కేంద్రం, విద్యా వేత్త లు, మేధావులు, నలభీ ములకు నిలయం.. వందల సంవత్సరాలుగా ఘనాపాటి, క్రమపాటిల చతుర్వేద పారాయణా లతో ఆలరారి మంత్రపురిగా, మంత్రకూటమిగా పేరుగాంచిన మంథని ప్రస్తుతం ఆలయాల సమాహారంగా ఆధ్యాత్మికతను పంచుతోంది. గోదావరి తీరంలో వేల సంవత్సరాల క్రితమే మంథని ఓ ఆగ్రహారంగా వెలసింది.



శ్రీమహాలక్ష్మి అమ్మవారు

రాజకీయ నాయకులు, విద్యా వేత్తలకు నెలవు

మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు మంథని నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ఉమ్మడి ఆంధ్రపదేశ్‌కు సీఎంగా, వివిధ శాఖ మంత్రిగా పని చేశారు. దుద్దిళ్ళ శ్రీపాదరావు మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్‌గా పని చేశారు. ఆయన కుమారుడుశ్రీధర్ బాబు మూడు సార్లు గెలుపొంది మంత్రిగా, కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర స్థాయిలో ఉన్నత పదవులు నిర్వహించారు. స్పీకర్‌గా ఉన్న శ్రీపాదరావుపై చంద్రుపట్ల రాంరెడ్డి, మంత్రిగా ఉన్న శ్రీధర్‌బాబుపై పుట్ట మధులు గెలుపొంది రాష్ట్ర రాజకీయాల్లో రికార్డు సృష్టించారు. వందలాంది మంథని వాస్తవ్యులు ఆమె రికా, కెనడా, సింగాపూర్, దుబాయ్, ఆస్ట్రేలియా, బ్రిటన్, రష్య, మల్లేషియా ఇలా ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాల్లో డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, వివిధ రంగాల్లో ఉన్నత ఉద్యో గాల్లో స్థిర పడ్డారు.

పాకశాస్త్ర పావీణ్యులు మంత్రపురి వాసులు

మంత్రపురి అగ్రహారం బ్రాహ్మణులు పాకశాస్త్ర ప్రావీ ణ్యులుగా రాణిస్తున్నారు. ఇక్కడి బ్రాహ్మ ణులు ప్రవాసం వెళ్లినాడు నేపాల్, కాశ్మీర్, బరోడ, మరాఠ రాజులను మెప్పిం చారు. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు వద్ద కూడా పని చేశారు. శాఖాహార వంటలు వండటంలో వీరిది అందవేసిన చెయ్యి. ఇప్పటికీ మంథని బ్రాహ్మణులు వంట చేస్తున్నారంటే శుభకార్యాలకు వచ్చిన అతిథులు లొట్టలేసుకుంటూ తింటారు. వంటల్లో గుమ్మడికాయ బరడా, మోతిచూర లడ్డూ ప్రముఖమైనవి..

అడుగడుగునా ఆలయాలు..

మంథని గోదావిరి తీరంలో గౌతమేశ్వరాలయం ఉంటుంది. ఈ ఆలయ ఆవరణ లోనే శ్రీ కోదండ రామాలయం ఉంది. గోదావ రికి వెళ్ళే ప్రధాన రహదారి పక్కనే ఉన్న మహాగణపతి ఆల యంలో భారీ కాయంతో ఉన్న గణపతి సింధూర రూపంలో అందరినీ ఆలరిస్తుంది. ఇంకొంత దూరం వెళితే దత్తాత్రేయ స్వామి ఆలయం ఉంటుంది. ఈ ఆలయంలోని స్వామి త్రిముఖ రూపంలో శ్వేతవర్ణంలో దర్శనమిస్తారు. ఇదే దారిలో హరిహరసుత అయ్యప్పస్వామి ఆలయం ఉంది. తమ్మిచెరువు కట్ట కింద ఓంకారేశ్వర, షిరిడీ సాయిబాబా, హనుమాన్, లలితాంబిక అమ్మవారి ఆలయాలు ఉన్నాయి. ఓంకారేశ్వర ఆలయంలో వేదప్రదాయిని గాయత్రి మాత విగ్రహ రూపంలో దర్శనమిస్తుంది. కాశీలో మాదిరిగా పడమర వైపు ముఖ ద్వారం కలిగి ఉన్న ఆలయం శ్రీ భిక్షేశ్వర ఆలయం. ఇలాంటి ఆలయాలు మరెక్కడా లేవు. ఈ ఆలయం లో శ్రీకాలహస్తి క్షేత్రం మాదిరిగా వాయులింగం రూపంలో ఉంటారు. రావుల చెరువు కట్ట సమీపంలో ఉన్న శ్రీమహాలక్ష్మి అమ్మవారి మంత్రపురి మాతగా విరాజిల్లుతోంది. పట్టణంలో ఉన్న మరో పురాతన ఆలయం శ్రీ శీలేశ్వర-సిద్ధేశ్వర ఆలయం. ఒకే ప్రాంగణంలో రెండు శివాలయాలున్నాయి. వీణవంక నుంచి మంత్రపురికి వలస వచ్చిన శ్రీ లక్ష్మినారాయణస్వామి పట్టణ నడి బొడ్డున ఉన్న శ్రీ గోవిందరాజుల ఆలయంలో కొలువై ఉండి వందల సంవత్సరాలుగా భక్తుల పూజలందు కుంటున్నాడు. రావుల చెరువు కట్టలో దా దాపు ఐదు సంవత్స రాల క్రితం నిర్మించిన శ్రీ మంత్ర కూట గోపిజనవల్లభ(రాధాశ్రీ కృష్ణ) ఆలయం భక్తులకు అధ్యాత్మికాన్ని పంచుతోంది. ఆర్యవై శ్యుల ఆడబిడ్డ, ఆరాధ్య దైవం శ్రీ వా సవి కన్యకాపరమేశ్వరి ఆలయాన్ని వైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక దొంతులవాడలో నిర్మించారు. పాతపెట్రోల్ పంపు వద్ద శ్రీ రేణుకాఎల్లమ్మ, బోయినిపేటలో శ్రీ నాగులమ్మ, శ్రీలక్ష్మిదేవర, మైసమ్మ ఆల యాలు భక్తుల కొంగు బంగారంగా ఉన్నా యి. ఐబీ గెస్ట్ హౌస్ వద్ద కాలింగరమ్మ, పోచమ్మవాడలో పెద్ద పోచమ్మ, మధున పోచమ్మ, నలగొండ పోచమ్మ ఆలయాల్లో అమ్మవారు భక్తు లచే పూజలందేకుంటున్నారు. బోయినిపేటలో శ్రీబలవీర హ నుమాన్, గోదావరి తీరంలో, పెంజేరుకట్ట, రావుల చెరువు కట్టలో, తమ్మిచెరువు కట్టలో, వాగుగడ్డలో, విశ్వబ్రహ్మణ వీధి లో శ్రీ హనుమాన్ ఆలయాలున్నాయి.



సిద్దేశ్వరస్వామి



దత్తాత్రేయస్వామి





వంటలు చేస్తున్న నలభీములు



విద్యార్థులు పారాహుషార్..

- ఒత్తిడిని జయిస్తేనే విజయం
- దగ్గర పడుతున్న పరీక్షల కాలం
- పది విద్యార్థుల్లో మొదలైన ఉత్కంఠ
- జాగ్రత్తలు.. ప్రణాళికలు అవసరం

మెట్‌పల్లి, జనవరి 6: పదోతరగతి పరీక్షలు దగ్గర పడుతున్నాయి. ఈ సమయంలో ఒత్తిడిని జయిస్తేనే విజయం విద్యార్థుల సొంతమవుతుంది. మార్చి 15వ తేదీ నుంచి వార్షిక పరీక్షలు ప్రారంభం కానుండడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖాధికారులు సన్న ద్ధమయ్యారు. సిలబస్ దాదాపుగా పూర్తి చేశారు. పలు పాఠశాలల్లో రివిజన్‌లు, స్లిప్ టెస్టులు కొనసాగుతున్నాయి. ఇప్పటికే జిల్లాలో మండలాల వారీగా విద్యాశాఖాధాకా రులు మిగిలిన పని దినాలకు రోజువారీ ప్రత్యేక తరగ తుల ప్రణాళిక అమలు చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం ఒక గంట పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు.

ఒత్తిడికి గురి చేసే సంఘటనలు

- తల్లిదండ్రుల సామాజిక ఆర్థిక పరిస్థితులతో ఇతర పనులకు వెళ్లడం.
- పరీక్షల్లో తోటి విద్యార్థులతో పోటిపడ లేక పోవడం. చెప్పిన పాఠాలు అర్థం చేసుకోలేకపోవడం.
- ఎక్కువ మొత్తంలో తక్కువ రోజుల్లో చదవడం.
- ఉపాధ్యాయులు సైతం విద్యార్థులపై ఒత్తిడి పెంచి ఇంటిపని, క్లాసు పని మోతాదు పెంచడం.
- ఇంటి వద్ద పెద్దలు టీవీ చూడడం, మొబైల్స్, కంప్యూటర్‌ల మితిమీరిన వినియోగం.
- పట్టణ ప్రాంతాల్లో ప్రైవేటు పాఠశాలల్లో ర్యాంకులు, గ్రేడింగ్‌ల కోసం పిల్లలపై తీవ్ర అంచనాలు వేయడం.
- కొందరు విద్యార్థులు నిద్రాహారాలకు ప్రాధాన్యమివ్వకుండా రాత్రింబవళ్లు చదవడం.
- ఆహారపుటలవాట్లపై జాగ్రత్తలు తీసుకోకపోవడం.
- పరీక్షలపై విపరీత ఆందోళనకు గురికావడం.

ఇలా అధిగమించొచ్చు

- పిల్లల శక్తిసామర్థ్యాలను అంచనా వేసి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారి పై ఒత్తిడి లేకుండా పరీక్షలకు సన్నద్ధం చేయాలి. ఇంట్లో టీవీలు కట్టేయాలి. స్మార్ట్ ఫోన్లు, కంప్యూటర్లకు దూరంగా ఉంచాలి.
- పాఠశాలలో టైంటేబుల్ ఉన్నట్లే పరీక్షల సమయంలో ఉపాధ్యాయుల సహాయంతో ఇంటి వద్ద చదివే టైంటేబుల్ సి ద్ధం చేసుకోవాలి. భోజన, నిద్రసమాయాల ను పాటించాలి. ఏ విషయానికి ఎంత సమయమివ్వాలి, ఏ సమయంలో చదువుకోవాలో కాగితంపై రాసి ఇంట్లో గోడకు అంటించాలి.
- విద్యార్థి కనీసం ఎనిమిది గంటలు నిద్రపోవాలి. ఉదయం 5 గంటలకు లేచి చదువవడం మంచిది.
- విషయాన్ని మార్చాలి..ఇష్టమైంది చదవాలి. పరీక్షలకు సన్నద్ధమయ్యే సమయంలో ఓ విషయాన్ని చదువుతున్నప్పుడు గుర్తుండడం లేదనిపిస్తుంది. ఏకాగ్రత కోల్పోతారు. ఆ సమయంలో ఆ చదువును ఆపేసి తనకిష్టమైన విషయాన్ని ఎంచుకొని చదువుకోవాలి.

సీజ్ చేసిన మట్టి అక్రమంగా తరలింపు

సుల్తానాబాద్, జనవరి 6: రెవెన్యూ అధికారులు సీజ్ చేసిన మటిని అర్ధరాత్రి అక్రమంగా గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్న వైనమిది. మండలంలోని పూసాల శంబునికుంటలో గతంలో పూడికలు తీసే సందర్భంలో అనుమతి కన్నా అధికంగా మట్టిని తవ్వి తరలించారని, అక్రమంగా నిలువ చేశారని గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు శంబునికుంట వద్ద ఉన్న మట్టి నిలువలను సీజ్ చేశారి. అయితే అధికారులు సీజ్ చేసిన మట్టిని గత రెండు, మూడు రోజల నుంచి అర్ధరాత్రి ఇటుక బట్టీ యజమానులు గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేవని, గతంలోనే అనుమతులకు మించి తరలించుకుపోయారని గ్రామస్థులు తెలిపారు. గత మూడు రోజులుగా సుమారు ఐదు వందలకు పైగా లారీల ట్రిప్పుల మట్టిని తరలించారని వారు వివరించారు. శనివారం గ్రామస్థులు తరలిస్తున్న మట్టిని అడ్డుకొని పోలీస్, రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకుని ఎక్స్‌కవేటర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రెవెన్యూ అధికారులు ఏ మాత్రం పట్టించుకోక పోవడంతో అధికారుల అండదండలతోనే అక్రమంగా మట్టి తరలింపు జరుగుతుందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

ప్రభుత్వాసుపత్రిని ఆధునీకరించాలి

» ఏఐవైఎఫ్, ఎస్‌ఎఫ్‌ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో ఒక రోజు దీక్ష

పెద్దపల్లి టౌన్, జనవరి 6: ప్రభుత్వాసుపత్రిని ఆధునీకరించాలని సీపీఐ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శులు గౌతం గోవర్దన్, మద్దెల దినేష్‌లు అన్నారు. ప్రభుత్వాసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ శనివారం ఏఐవైఎఫ్, ఎస్‌ఎఫ్‌ఐడబ్ల్యూ సంయుక్తంగా ఆసుపత్రి వద్ద ఒక రోజు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రిలో అన్ని అసౌకర్యాలే ఉన్నాయని, ఆసుపత్రిలో ఉన్న ఉద్యోగ ఖాళీలను భర్తీచేసి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చాలని డిమాండ్ చేశారు. 50 పడకల నుంచి 250 పడకలకు పెంచాలన్నారు. బ్లడ్‌బ్యాంక్, ప్లేట్‌లెట్స్ పరీక్ష పరికరాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేక వైద్యులచే వైద్యం అందించాలన్నారు. ఈ దీక్ష శిబిరానికి మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు, నాయకులు చేతి ధర్మయ్య సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండ్ర సదానందం, ఆరెపల్లి మానస్‌కుమార్, కొక్కిస రవీందర్, పెర్క సతీష్, వనపాకల విజయ, తాళ్లపల్లి సురేందర్, చంద్రగిరి విజయ్, ఈర్ల విజయ్, శంకర్, రాజేందర్, లక్ష్మి, మంజుల, సరోజన, శ్రవణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



దీక్షకు మద్ధతు తెలుపుతున్న చేతి ధర్మయ్య

ధర్మారం సమగ్రాభివృద్ధికి ప్రణాళిక

» పభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్

ధర్మారం, జనవరి 6: ధర్మారం మండల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. శనివారం ధర్మారంలోని ప్రధాన సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ధర్మారం బస్టాండ్ చుట్టూ ప్రహరీ నిర్మాణానికి 20 లక్షల రూపాయల మంజూరుకు సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రహరీ నిర్మాణానికి ముందు సరిహద్దులను నిర్ణయించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. డంపింగ్ యార్డు, శ్మశాన వాటికల నిర్మాణంలో జాప్యంపై ఉపాధిహామీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

డయల్ యువర్ 100కు 1,862 ఫిర్యాదులు

» డిసెంబరులో 78 కేసులు నమోదు

గోదావరిఖని, జనవరి 6: రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల శాంతిభద్రతల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన డయల్ 100 సేవలకు డిసెంబర్ నెలలో 1,862 అత్యవసర ఫిర్యాదులు రాగా 78 కేసులు నమోదు చేసినట్టు సీపీ విక్రమ్‌జీత్‌దుగ్గల్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. శారీరకమైన నేరాలకు సంబంధించి 182 కాల్స్ రాగా వాటిలో 13 కేసులు నమోదయ్యా యని, మహిళలపై జరిగే నేరాలకు సంబంధించి 151 కాల్స్ రాగా 2కేసులు నమోద య్యాయన్నారు. రోడ్డు ప్రమాదాలు, ఇతర ప్రమాదాలకు సంబంధించి 571 కాల్స్ రాగా 52 కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. ఆస్తినేరాలకు సంబంధించి వచ్చిన 25 కాల్స్ లో ఒక ఎఫ్ఐఆర్ నమోదు, ఆత్మహత్య, ఆత్మహత్యాయత్నానికి సంబంధించి 159 కాల్స్ రాగా 10 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యా యని, ఇతర నేరాలకు సంబంధించి 768 కాల్స్ వచ్చినట్టు సీపీ వివరించారు. అత్యవసర ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించి పరిష్కరించినట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కంట్రోల్ రూమ్ ఇన్‌చార్జి జీ శ్రీనివాస్, ఎస్ఐ శ్యాసుందర్, హెడ్‌కానిస్టేబుల్ వెంకన్న, భాస్కర్, ఐటీకోర్ ఇన్‌చార్జి రాము, పీసీలు సత్యనారాయణ, సుమన్, సంపత్, అనీల్, సతీష్, సత్తయ్య, బాలకృష్ణలను సీపీ అభినందించారు.

కాలువనీరు అందించి రైతులను ఆదుకోవాలి

» పీసీసీ సభ్యుడు ఈర్ల కొమురయ్య

కాల్వశ్రీరాంపూర్, జనవరి 6: ఎస్సారెస్పీ కాలువ నీరు అందించి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని పీసీసీ సభ్యుడు ఈర్ల కొమురయ్య అన్నారు. ఆయన శనివారం మండలంలోని పెగడపల్లి గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే ఎస్సారెస్పీ చివరి ప్రాంతాలకు పుష్కలంగా నీరు ఇస్తామని గత ఎన్నికల్లో ఊరూరా వాగ్దానాలు చేసి, ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాల దగ్గర పడుతున్నా ఇంత వరకు ఎస్సారెస్పీ చివరి భూములకు సమృద్ధిగా నీరు ఇవ్వడంలో విఫలమైందన్నారు. 24 గంటల కరెంట్ ఉన్నా నీరు లేదని, ఎస్సారెస్పీ ద్వారా కాల్వశ్రీరాంపూర్, ఓదెల మండలాలకు కాలువ నీరు ఇవ్వకుంటే రైతులతో కలిసి పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మేడి అశోక్, నాయకులు గీస రాజు, బోడ స్వామి, స్వామి పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఈర్ల కొమురయ్య

కనుకులలో ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం

సుల్తానాబాద్, జనవరి 6: సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు మండలంలోని కనుకుల గ్రామంలో శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించగా ఎంపీటీసీ మైలారం నారాయణ, ఉపసర్పంచ్ శమీమాబేగంలు ప్రారంభించారు. పది రోజుల పాటు కనుకులలో కొనసాగే ఈ శీతకాల శ్రమదాన కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రత, ప్రజాచైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తారని ప్రిన్సిపాల్ కల్పన తెలిపారు. గ్రామంలో వీధులు, డ్రైనేజీలను శుభ్రంచేస్తూ, సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. కనుకుల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం ప్రారంభించిన ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ వనపర్తి సదయ్య, సురువు రాజేశం, అనవేన సాయిలు తదితరులు పాల్గొన్నారు.



శ్రమదానం చేస్తున్న వలంటీర్లు, ప్రిన్సిపాల్, ఎంపీటీసీ

భూనిర్వాసితులపై సింగరేణి దౌర్జన్యం సరికాదు

కళ్యాణ్‌నగర్, జనవరి 6: సింగరేణి ప్రభావిత గ్రామం మంగళ్‌పల్లిలో భూనిర్వాసతులపై సింగరేణి యాజమాన్యం దౌర్జన్యంకు పాల్పడడం సరైంది కాదని మేదరి సంఘం నాయకుడు సుల్వ లక్ష్మీనర్సయ్య పేర్కొన్నారు. భూనిర్వాసితులకు పూర్తిగా నష్టపరిహారం చెల్లించకుండా నోటీసులు జారీ చేయకుండా ఇళ్లను కూ ల్చివేశారని, సింగరేణి యాజమాన్యం దమనకాండను ప్రజా ప్రతినిధులు పట్టించుకోక పోవడం శోచనీయమన్నారు. గోదావరిఖని పోచమ్మమైదానంలో దర్జాగా కబ్జాదారులు షాపింగ్‌లు నిర్మించుకుంటున్నా పట్టించుకోని యాజమాన్యం పేదల ఇళ్లను కూల్చడం అవివేకమన్నారు. యాజమాన్యం నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు.

బిట్స్

నేడు దళితసంఘాల ర్యాలీ

లక్ష్మీనగర్, జనవరి 6: కోరేగావ్ సంస్మరణ సభలో దళితులపై జరిగిన దాడులకు నిరసనగా ఆదివారం గోదావరిఖనిలో ర్యాలీ నిర్వహిస్తున్నట్టు దళిత సంఘాల నాయకులు మాదాసు రామమూర్తి, గుమ్మడి కుమారస్వామి, పులి మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ప్రధాన చౌరస్తాలోని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ కార్యాలయం నుంచి కార్పొరేషన్ టీ జంక్షన్‌లోని అంబేద్కర్ విగ్రహం వర కు ఈర్యాలీ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ర్యాలీలో రాజకీయాలకతీతంగా అన్ని పార్టీల నాయకులు, పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఏబీవీపీ కమిటీ ఎన్నిక

కోల్‌సిటీటౌన్, జనవరి 6: ఏబీవీపీ గోదావరిఖనిశాఖ నూతన కమిటీ శనివారం ఎన్నికైంది. స్థానిక శిశుమందిర్‌లో జరిగిన సమావేశంలో పలు విద్యార్థి సమస్యలు చర్చించి భవిష్యత్ పోరాట కార్యక్రమాలను రూపొందించారు. అనంతరం ఏబీవీపీ కరీంనగర్ విభాగ్ ఆర్గనైజర్ సత్యనారాయణ, పెద్దపల్లి జిల్లా కన్వీనర్ ముడుపు శ్రీధర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేశారు. పట్టణ అధ్యక్షుడిగా అడ్లూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గడ్డం శివకుమార్, సహాయకార్యదర్శిగా శ్రీకాంత్, వరుణ్, పవన్‌కళ్యాణ్, ఉపాధ్యాక్షులుగా నవీన్, వినయ్, కార్యవర్గ సభ్యులుగా అఖిలాష్, వర్ధన్ నియమించారు.

13న ఉర్సు జాతర

కళ్యాణ్‌నగర్, జనవరి 6: రామగిరి మండలం రామగిరిఖిలాపై ఈ నెల 13న హజ్రత్ సయ్యద్ సంకెల్‌షావళిబాబా ఉర్సు జాతరన నిర్వహించనున్నట్టు చైర్మన్ జమాలుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. కులమత వర్గ విబేధాలకు తావు లేకుండా ఈ జాతర జరుగుతుందని 12న దర్గాకు మచ్చుపేట నుంచి గంధం బయలుదేరుతుందని, 13న జాతర ఉంటుందని తెలిపారు.

స్వచ్ఛ్‌సర్వేక్షణ్‌పై ప్రచారం



చెత్తడబ్బాలను పంపిణీచేస్తున్న కార్పొరేటర్

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 6: కాలనీలోని 40వడివిజన్‌లో కార్పొరేటర్ స్టాలిన్‌గౌడ్ ఆధ్వర్యంలో స్వచ్ఛ్‌సర్వేక్షణ్‌పై ప్రచారం నిర్వహించారు. ఇందిరానగర్‌లో ఇంటింటికీ చెత్తడబ్బాలను పంపిణీచేశారు. దేశంలోని మున్సిపాలిటీల్లో రామగుండం 192 వర్యాంక్ సాధించిందని, మెరుగైన ర్యాంక్ సాధించేందుకు కార్పొరేషన్ యంత్రాంగం అన్నివిధాల చర్యలు తీసుకుంటున్నదని, ప్రజలు సైతం స్వచ్ఛతపాటించి ఉత్తమ ర్యాంక్ సాధించేలా కార్పొరేషన్‌కు సహకరించాలని కోరారు. ఏఈ జమీ ల్, సూపర్‌వైజర్ శ్రీనివాస్, గ్రూప్‌ఆర్‌పీ మీనలతో పాటు మహిళలు పాల్గొన్నారు.

నిత్యసాధనతో మంచి ఫలితాలు

- ప్రతి విద్యార్థి సైంటిస్ట్ కావాలి
- ఆర్‌టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ

కోల్‌సిటీటౌన్, జనవరి 6: ఏదైనా సాధించాలంటే దానికి తగ్గట్టుగా నిత్యసాధన అవసరమని, అప్పుడే తప్పక ఫలితం వస్తుందని ఆర్‌టీసీ చైర్మన్, రామగుండం ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ అన్నారు. శనివారం గోదావరిఖని పవర్‌హౌస్‌కాలనీలోని స్పెక్ట్రా హైస్కూల్‌లో 'ఆటోమెషిన్ ఇన్ రోబోటిక్ అండ్ ఆర్టిఫిషియన్ ఇంటలీజన్స్' వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. ప్రతి విద్యార్థి ఒక సైంటిస్ట్ కావాలని, మంచిపేరు ప్రఖ్యాతలు సాధించి దేశకీర్తిని పెంచాలని ఆకాంక్షించారు. విద్యార్థి భవిష్యత్ కోసం వారి తల్లిదండ్రుల కృషి చాలా అవసరమన్నారు.

విద్యాసంస్థలు కూడా ఎప్పటికప్పుడు మార్కులు తీసువస్తూ ప్రమాణాలను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మాధవి, నాయకుల వంగవీరస్వామి, ట్రస్మా అధ్యక్షుడు అదర్ సండే సమ్మారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ సాయిలీలశ్యామ్, కరస్పాండెంట్ ఎం సత్యనారాయణరెడ్డి, కార్యక్రమం నిర్వాహకులు మోక్షిత్, అనుదీప్, రిత్విక్, వినయ్, యువ ఇంజనీర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

వైకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 6: సంక్రాతిని పురస్కరించుకుని శనివారం కాలనీలో వైకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. సుమారు 125మంది విద్యార్థినులు, మహిళలు పోటీల్లో పాల్గొన్నారు. సంస్కృతి సాంప్రదాయాలకు అ ద్దంపట్టేలా మహిళలు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ముఖ్య అ తిథుగా జీఎం విజయబాబు, సీఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. వైకే ఫౌండేషన్ అధ్య క్షుడు కండెం సురేష్, విజేందర్‌రెడ్డి, అరుణ్, కృష్ణ, మహి, హరీష్, వెంకటేష్‌లు పా ల్గొన్నారు.



ముగ్గులు వేస్తున్న విద్యార్థులు



బహుమతులు అందజేస్తున్న సీఐ

శివాలయ అభివృద్ధికి 30శాతం నిధులు ఇవ్వండి

- ఈవోకు జనగామ గ్రామస్థుల వినతి

కోల్‌సిటీ, జనవరి 6: గోదావరిఖని గోదావరినది ఒడ్డున జరిగే సమ్మక్క - సారలమ్మ జాతర ఆదాయం నుంచి 30శాతం జనగామ శివాలయ అభివృద్ధి కోసం కేటాయించాలని జనగామ గ్రామస్థులు జాతర కమిటీ ఈఓ మారుతిరావును కోరారు. ఈ మేరకు శనివారం ఈఓకు వినతిపత్రం అందజేశారు. సమ్మక్క తల్లి, కంకవనంను జనగామ గ్రామం నుంచే తీసుకువస్తారని కానీ శివాలయ అభివృద్ధికి నిధులు ఇవ్వడం లేదని, ఇప్పటికైనా జాతర ఆదాయం నుంచి 30శాతం శివాలయ అభివృద్ధికి కేటాయించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో తెలంగాణ జాగృతి రాష్ట్ర యూత్ సంయుక్త కార్యదర్శి తోకల రమేష్, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ మారం వెంకటేష్, టీఆర్‌ఎస్ నాయకుడు పైడిపల్లి శ్రీనివాస్, దాసరి ఆనందం, బండారి వెంకటేశ్వర్లు, బీజేపీయూత్ నాయకులు శ్రీగిరి మహేంద్, ఇరుగురాల శివకుమార్ పాల్గొన్నారు.

మందకృష్ణను బేషరతుగా విడుదల చేయాలి

- అఖిలపక్ష నాయకుల డిమాండ్
- కక్ష పూరితంగా వ్యవహరిస్తున్న టీఆర్‌ఎస్ ప్రభుత్వం

లక్ష్మీనగర్, జనవరి 6: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగను బేషరతుగా విడుదల చేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. శనివారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ ప్రధానకార్యదర్శి మంథన శామ్యుల్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కాసిపేట లింగయ్య, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళిస్వామి మాట్లాడారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మందకృష్ణను పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 24ఏళ్ల నుంచి ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న మందకృష్ణను అరెస్టు చేయడం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నించారు.



మాట్లాడుతున్న అఖిలపక్ష నాయకులు

వర్గీకరణకు అన్నీ పార్టీలు మద్దతు తెలిపినప్పటికీ పార్లమెంట్‌లో మాత్రం సహకరించడం లేదని ఆరోపించారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం మొదటి నుంచి దళితులను మోసం చేస్తుందని, ముఖ్యమంత్రి కేసీఆర్ హేయంగా చేస్తున్నారని విమర్శించారు. మంద కృష్ణను అరెస్టు చేసి దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారన్నారు. ఇప్పటికైనా కేసీఆర్ ప్రభుత్వం స్పందించి మంద కృష్ణను బేషరతుగా విడుదల చేసి అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అఖిల పక్షాని ఢిల్లీకి తీసుకెళ్లి పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని లేని పక్షంలో దళితుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ పెద్దెల్లి ప్రకాష్, నాయకులు పల్లె బపు, కనుకయ్య, రాసపల్లి రవికుమార్, కనుకుంట్ల సమ్మయ్య, రాజరత్నం, తిప్పారపు శ్రీనివాస్, సాంబశివరావు, పద్మ, స్వామి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

ఓసీ కార్మికులకు సన్మానం

గోదావరిఖని, జనవరి 6: డిసెంబర్ 29, 30తేదీల్లో మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేసన్ ఆధ్వర్యంలో బెల్లంపల్లిలో నిర్వహించిన పోటీల్లో బంగారు పతకాలు సాధించిన కటకం రఘు, పైడాకుల సంపత్‌లను మేడిపల్లి ఓసీపీలోని పీఓ కార్యాలయంలో శనివారం ప్రాజెక్టు అధికారి నరేందర్ పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ గోవిందరావు, సేఫ్టి ఆఫీసర్ తిరుపతి, శ్రీనివాస్, రాఘవేందర్, సుజిత్, టీబీజీకేఎస్ నాయకులు గండ్ర దామోదర్, జనగామ శ్రీనివాస్, భగవాన్‌రెడ్డి పాల్గొన్నారు.

పండుగల్లోని పరమార్థాన్ని అర్థం చేసుకోవాలి



బహుమతులు అందజేస్తున్న జడ్జి, ఏసీపీలు

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 6: మన పండుగల్లో ఉన్న పరమార్థాన్ని ప్రతిఒక్కరు అర్థంచేసుకోవాలని గోదావరిఖని ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ అరుణ పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా అభివృద్ధి ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన శనివారం ముగ్గులపోటీల విజేతలకు బహుమతుల అంజేశారు. ఈసంద ర్భంగా ఆమె మాట్లాడారు. ఈతరానికి పండుగల ప్రాముఖ్యతను తెలియజేస్తే సం స్కారాన్ని అందించిన వారమవుతామన్నారు. ఈకార్యక్రమంలో ఫోరం అధ్యక్షుడు పెద్దంపేటశంకర్, మల్లేష్‌యాదవ్, గంటనారాయణ, గొ డుగు రమేష్, లక్ష్మీనారాయణ, పొన్నం శ్రీనివాస్, లక్ష్మయ్యలు పాల్గొన్నారు.

సినిమాగైడ్

ఊర్వశి : జవాన్
శ్రీనివాస : ఒక్కక్షణం
న్యూఅశోక : హలో

పలకల వితరణ

కమాన్‌పూర్, జనవరి 6 : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం-2లోని 15 మంది చిన్నారులకు శనివారం మండల కేంద్రానికి చెందిన గుంజపడుగు శీలత-వెంకటేష్‌ల కూతురు ఆకాంక్ష పలకలను అందించారు. ఆకాంక్ష జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో 10వతరగతి చదువుతోంది. కార్యక్రమంలో గుంజపడు గు వెంకటేష్, అంగన్‌వాడీ టీచర్ భాగ్య పిల్లలు ఉన్నారు.



చిన్నారులకు అందిస్తున్న పలకలు

సంక్షిప్తం...

బీజేపీ మండల సమావేశం నేడు

మంథని, జనవరి 6: భారతీయ జనతా పార్టీ మండల సమావేశాన్ని ఆదివారం మంథనిలో నిర్వహిస్తున్నట్లు బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు బోయిని నారాయణ శనివారం తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు కాసిపేట లింగయ్యతోపాటు జిల్లాలోని ముఖ్య నేతలు హాజరుకానున్నారు. సమావేశంలో పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై స్పందించాల్సిన తీరుపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని బీజేపీ శ్రేణులు, ముఖ్య నేతలు సకాలంలో హాజరు కావాలని కోరారు.

భూ సమస్యలపై వినతి

మంథనిరూరల్, జనవరి 6: మండలంలోని నాగారం, గుంజపడుగు గ్రామాల్లో రెవెన్యూ అధికారులు శనివారం గ్రామసభలు నిర్వహించారు. రైతులు తమ భూ సమస్యలపై అధికారులు వినతి పత్రం అందజేశారు. తహసీల్దార్ సుధాకర్ మాట్లాడుతూ భూ సమస్యలు లేకుండా పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో డీటీ శివకుమార్, ఆర్ఐ అమృత్ కుమార్, వీఆర్వోలు సమ్మయ్య, రామన్నలు పాల్గొన్నారు.

సర్పంచ్ ఎన్నికలు ప్రత్యక్షంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న ఎంపీటీసీ శ్రీనివాస్

రామగిరి, జనవరి 6 : సర్పంచ్ ఎన్నికలను ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించాలని జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మోల్మామూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలు ప్రత్యక్షంగా నిర్వహించకుంటే గ్రామాల్లో సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. టీఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి రావడానికి కేసీఆర్ నియంతలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గ్రామాల్లో వార్డు సభ్యులకు భయపడే విధానం అమలు అవుతుందని, తద్వార గ్రామాభివృద్ధి కుంటు పడుతుందన్నారు. సర్పంచ్ ఎన్నికలను ప్రత్యక్ష పద్ధతిలోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు సామాజీక కార్యకర్త నూనేరాజేశం, చంద్రమౌళి, కట్టసంతోష్, రాంచందర్‌లు పాల్గొన్నారు.

వేములవాడ తరలిన దళిత మోర్చా నేతలు

మంథని, జనవరి 6: : వేములవాడలో రెండు రోజులు జరిగే బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశాలకు జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం శంకర్ ఆధ్వర్యంలో శనివారం తరలివెళ్ళారు. దళితులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడం జరుగుతుందన్నారు.

విద్యార్థుల ముంగిట విజ్ఞాన గని

- ప్రభుత్వ పాఠశాలల్లో రూరల్ లైబ్రరీ సొసైటీ ద్వారా ఏర్పాటు
- అందుబాటులో పుస్తకాలు, పక్ష, మాస పత్రికలు



పాఠశాలలో ఏర్పాటు చేసిన లైబ్రరీలో పుస్తకాలు

మంథని, జనవరి 6: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు లైబ్రరీలు అందుబాటులోకి వస్తున్నాయి. గ్రంథాలయాలే ఆధునిక దేవాలయా లు అనే సూక్తిని నమ్మి విద్యార్థులకు జీవితాం తం ఉపయోగపడే విధంగా అనేక అంశాలపై అవగాహన కల్పించేందుకు రూరల్ లైబ్రరీ సొసైటీ ద్వారా లైబ్రరీలు ఏర్పాటు చేస్తున్నారు. స్థానిక యూపీఎస్‌లో మంథనికి చెందిన ప్రముఖ కవి, రచయిత రావికంటి రామయ్య స్మారకంగా రూరల్ లైబ్రరీ సొసైటీ ఆధ్వ ర్యంలో గతనెల 18న ఏర్పాటు చేసిన లైబ్రరీని ఎమ్మెల్యే పుట్ట మధు ప్రారంభించారు. ప్రభు త్వ పాఠశాలల్లోని విద్యార్థులకు గ్రంథాలయా ల ద్వారా సరైన అవగాహన, విజ్ఞానాన్ని పెం పొందడానికి సొసైటీ ఆధ్వర్యంలో తెలంగాణ జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రముఖుల స్మారకంగా లైబ్రరీలను ఏర్పాటు చేస్తున్నట్లు కార్యదర్శి సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు.

పాఠశాలల్లో ఏర్పాటు చేసే లైబ్రరీల్లో సోషల్, సైన్స్, జీకే, ఆధ్యాత్మికత, చరిత్రక కథలు, పోరాట, ఉద్యమాలు, పర్యావరణ పరక్షణ, చందమామ లాంటి బొమ్మల కథలకు సంబంధించిన దాదా పు 300 పుస్తకాలతోపాటు వివిధ రకాల మాస, పక్ష పుస్తకాలు, దిన పత్రికలను సొసైటీ ద్వారా వితరణ చేస్తున్నారు. వీటిని విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పరిశీలన, టెస్టులు పెట్టడానికి లైబ్రరీని ఏర్పాటు చేసే పాఠశాలల్లో సొసైటీకి సంబంధించి ఇద్దరు కో-ఆర్డినేటర్లను నియమిస్తున్నారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో రూరల్ లైబ్రరీ సొసైటీ ద్వారా లైబ్రరీలు ఏర్పాటు చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.



లైబ్రరీని ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్ట మధు. (ఫైల్)

ఆకట్టుకున్న బొమ్మల కొలువు





బొమ్మల ప్రదర్శనలో మహిళ సంఘం నేతలు

రామగిరి, జనవరి 6 : సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్‌లో లేడీస్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం బొమ్మల కొలువు నిర్వహించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే బొమ్మల కొలువును సీఎస్‌సీవోఏ క్లబ్‌లో ఏర్పాటుచేశారు. అందమైన రంగులతో ప్రత్యేకంగా అలంకరించిన బొమ్మలు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి. బొమ్మల కొలువు కార్యక్రమంతో క్లబ్ ఆవరణ అహ్లాదకరమైన వాతావరణంతో నిండుకుంది. కార్యక్రమంలో డైరెక్టర్ సతీమణి పద్మజ శంకర్, డైరెక్టర్ (పిపి) ఉమా భాస్కర్‌రావు, ఆర్జీ-1 జీఎం సతీమణి శంకుతల విజయ్‌పాల్‌రెడ్డి, డీజీఎం (సివిల్)సుధారాణి నాగేశ్వర్‌రావు, లేడిస్ క్లబ్ సెక్రెటరీ, క్లబ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మంథనిరూరల్, జనవరి 6 : యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రూపొందించిన 2018 క్యాలెండర్‌ను మాజీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేతుల మీదుగా శనివారం అవిష్కరించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జాఫర్ పాషా, కొత్త శ్రీనివాస్, శశిభూషణ్ కాచే, నూకల బానయ్య, అజీం, పేరవేన లింగయ్యయాదవ్, రామస్వామి, అంకూస్, సత్యం, చంద్రయ్య, సారయ్యలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మంథనిరూరల్, జనవరి 6: నాగారం, ఆరెంద గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను టీఆర్ఎస్ యువజన విభాగం నేత చంద్రుపట్ల సునీల్‌రెడ్డి శనివారం పరామర్శించారు. నాగారం కోండి స్వరూప, ఆరెందలో రాజమల్లు కుటుంబాలకు రూ. 2 వేల చొప్పున ఆర్థిక సహాయం చేశారు. ఆయన వెంట జెడ్పీటీసీ మూల సరోజన, ముస్కే ఈశ్వరమ్మ, సాదుల శ్రీనివాస్‌లున్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కృష్ణవేణి విద్యార్థులు



గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

రామగిరి, జనవరి 6 : మండలంలోని కృష్ణవేణి టాలెంట్ పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు సపక్‌తక్రా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు, శనివారం మంచిర్యాల జిల్లాలోని శ్రీరాంపూర్‌లో జరిగిన 4వ సీనియర్ అంతర్ జిల్లాల పోటీల్లో కృష్ణవేణి పాఠశాలకు చెందిన ప్రత్యూష, స్వర్ణతనూజ, రిషిత, అశ్విత, విశ్వతేజ, నిక్షితలు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా సపక్‌తక్రా అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ విజయభాస్కర్‌రెడ్డి, కోచ్ వంగఅశోక్, టీమ్ మేనేజర్ పిండి సదానందంలు ప్రకటించారు. వీరి ఎంపికపై పీఈటి సంపత్, కరస్పాండెంట్ చంద్రమౌళి, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, డైరెక్టర్‌లు రాంచందర్, నర్సయ్య, రవికుమార్, తిరుపతి, అధ్యాపకులు అభినందించారు.

మండల అధికారుల ఫోన్ నంబర్లు

మంథని	
ఆర్డీవో	7995070705
తహసీల్దార్	7995070741
సీఐ	9440795150
ఎస్ఐ	9440795159
ఎంపీడీవో	9989930744
ఎంఈవో	9490863482
ఈజీఎస్ఏపీవో	7095516073
ఐకేపీ ఏపీఎం	9652404942
ఐబీ జేఈ	9959651148
ఆర్టీసీ డీఎం	9959225923
డాక్టర్	9160305534
పీఆర్ ఏఈ	9703608343
ముత్తారం	
తహసీల్దార్	7995070745
ఎంపీడీవో	7095516583
వైద్యాధికారి	8897962423
విద్యాధికారి	8897402224
ఐకేపీ ఎపీఎం	9652404996
ఏపీవో	7095515949
వ్యవసాయ అధికారి	7288894159
ఎస్ఐ	9440795162
ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ	7995660458
కమాన్‌పూర్	
తహసీల్దార్	7995070737
ఏవో	7288894158
ఎంఈవో	9490126521
ఎస్సై	9440795158
పశువైద్యాధికారి	7330848480
వైద్యాధికారి	9963217732
ఎంపీడీవో	9989930738
రామగిరి	
తహసీల్దార్	9440526344
ఏవో	7013366737
ఏఈ	8333923883
ఏంఈవో	9912232062
ఎస్ఐ	9948533656
ఆర్జీ-3 జీఎం	9491144266
ఏపిఏ జీఎం	9491144295
ఎస్‌వోటూ జీఎం	9491144335

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపణీ

గోదావరిఖని, జనవరి 6: పాలకుర్తి మండలం కన్నాల గ్రామానికి చెందిన కన్నం యశోద వైద్య ఖర్చుల నిమిత్తం రూ.12 వేల సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అయ్యింది. ఈ చెక్కును శనివారం ఎంపీటీసీ దేవి స్రవంతి యశోదకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవీ లక్ష్మీనర్సయ్య, విజయ్, వినీత్, రోహిత్, యూసుఫ్ పాల్గొన్నారు.


చెక్కు అదంజేస్తున్న ఎంపీటీసీ

న్యాయం అడిగితే కేసులు పెడతారా...

ఖాకీల తీరుపై యువజన, విద్యా, కార్మిక సంఘాల అసహనం

కోల్‌సిటీటౌన్, జనవరి 6: కార్మికుడు చనిపోతే అతని కుటుంబానికి న్యాయం చేయాలని కోరితే కేసులు పెడతారా అంటూ పలు విద్యార్థి, యువజన, కార్మిక సంఘాలు ప్రశ్నించాయి. రాస్తారోకో చేస్తే అరాచకం చేసినట్టుగా అక్రమ కేసులు నమోదు చేయడంపై నిరసించాయి.. శనివారం గోదావరిఖని గౌతమినగర్‌లోని ఉమా మహేశ్వర రైస్‌మిల్లులో కార్మికుడు మరణించడంపై ఆందోళన చేసిన ప్రజా సంఘాలపై కేసులు పెట్టడంపై స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో విద్యార్థి, యువజన, కార్మికసంఘాలు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిహార్‌కు చెందిన కార్మికుడు ఆకస్మికంగా మరణిస్తే రాస్తారోకో చేస్తే పోలీసులు అక్రమకేసులు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించాయి. ప్రజా సంఘాల పోరాట ఫలితంగానే యాజమాన్యం దిగివచ్చి రూ.1.30లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు. శాంతియుతంగా అన్నీ సంఘాలు రాస్తారోకో చేస్తుంటే పోలీసుల తీరు అసహనానికి గురిచేస్తుందన్నారు. కార్మికుడు మరణించి మూడు గంటలకుపైగా అవుతున్నా స్పందించని పోలీసులు రాస్తారోకో చేయగానే వచ్చి రాస్తారోకో చేయకుండా అడ్డుకున్నారన్నారు. ఒకవైపు న్యాయం కోసం పోరాటం జరుగుతుంటే రైస్‌మిల్లు యజమానులు, చాంబర్ ఆఫ్ కామర్స్, కొంత మంది నాయకులు ములాఖత్ కావడం విచారమని పేర్కొన్నారు. ప్రజా సంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్, ఎన్‌ఎస్‌యూఐ, బీసీ విద్యార్థి సంఘం, ఐఎఫ్‌టీయూ, ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్, రజక సంఘం నాయకులు మార్కపురి సూర్య, పెండ్యాల మహేష్, ఎంచర్ల మహేష్, మండల రమేష్, విశ్వనాథ్, శనిగల శ్రీనివాస్, సుద్దాల అనురాజ్, కృష్ణయాదవ్, ఐ రాజయ్య, జిమ్ సమ్మన్న, సుధీర్, పవన్, సతీష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న సంఘాల నాయకులు

రామగుండం పట్టణ టీఆర్‌ఎస్ సమావేశం

అంతర్గాం, జనవరి 6: రామగుండం పట్టణ టీఆర్‌ఎస్ కమిటీ సమావేశం శనివారం పట్టణ అధ్యక్షుడు పుల్లూరి భగవాన్‌రావు అధ్యక్షతన జరిగింది. టీఆర్‌ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేరేలా ప్రచారం నిర్వహించాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో 49వ డివిజన్ కార్పొరేటర్ కోదాటి ప్రవీణ్, 50వ డివిజన్ కార్పొరేటర్ షమీమ్‌సుల్తానా, పట్టణ ప్రధాన కార్యదర్శి ముక్కెర శ్రీనివాస్, ఎస్‌డీ వాజిద్, డాక్టర్ సాంబశివరెడ్డి, అన్వర్, హైమద్ బాబు పాల్గొన్నారు.

మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా పోచమల్లు


పోచమల్లు

అంతర్గాం, జనవరి 6: అంతర్గాం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ముర్మూర్‌కు చెందిన దాసరి పోచమల్లును నియమిస్తూ శనివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆరెపల్లి మోహన్ ఆదేశాలు జారీ చేశారు. కాగా తనకు ఎస్సీసెల్ మండల అధ్యక్ష పదవి వచ్చేందుకు కృషి చేసిన మాజీ మంత్రి శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి హర్కార వేణుగోపాల్‌రావు, డీసీసీ ఉపాధ్యక్షుడు కమ్మల రాజేంద్రప్రసాద్‌కు పోచమల్లు కృతజ్ఞతలు తెలిపారు.

అయ్యప్ప ఆలయంలో సంకష్ట చతుర్థి పూజలు

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 6: సంకష్ట చతుర్థిని పురస్కరించుకుని శుక్రవారం రాత్రి స్థానిక అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గణపతి మూలవిరాట్టుకు అభిషేకా లు, ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజల్లో ఆలయ కమిటీ సభ్యులు, మాలదారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఐపాస్ ప్రశ్నావళిని ఆవిష్కరించిన ఎంఈఓ

గోదావరిఖని, జనవరి 6: పాలకుర్తి మండలం కుక్కలగూడూరు జిల్లా పరిషత్ పాఠశాలలో జిల్లా ఎల్టా ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 10వ తరగతి ఆంగ్లం ఐపాస్ ప్రశ్నావళిని శనివారం ఎంఈఓ జింక మల్లేశం ఆవిష్కరించారు. రాష్ట్రంలోని 25మంది ఆంగ్ల రిసోర్స్ పర్సన్స్ రూపొందించిన ఈ పుస్తకంలో ప్రతి యూనిట్ నుంచి రీడింగ్, కాంప్రిహెన్షన్, గ్రామర్, వొకాబలరి, సృజనాత్మక రచనల ప్రశ్నలు రూపొందించారన్నారు.

పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు జగదీశ్వర్ విద్యార్థులకు తన సొంత ఖర్చుతో పుస్తకాలను అందజేస్తూ ఆరు సంవత్సరాలుగా 100శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. ఈ సారి కూడా 100శాతం ఉత్తీర్ణత సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు ఆనందం, ప్రతాపచారి, విజయలక్ష్మి, రాజ్యలక్ష్మి, తిరుపతి పాల్గొన్నారు.


విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న ఎంఈఓ

అనాథ పిల్లలకు వస్తువులు పంపిణీ చేసిన ఎన్‌టీపీసీ


వస్తువులు అందజేస్తున్న ఎన్‌టీపీసీ అధికారులు


భోజనం వడ్డిస్తున్న అరుణ్‌కుమార్ దంపతులు

కళ్యాణ్‌నగర్, జనవరి 6: గోదావరిఖనిలోని ఆధరణ నిస్సాహాయ పిల్లల ఆశ్రమానికి ఎన్‌టీపీసీ సీఎస్‌ఆర్ నిధుల నుంచి రూ.1లక్ష విలువ చేసే వస్తువులను ఎన్‌టీపీసీ దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు దీపాదూబే, గీత అనాథ పిల్లలకు అందజేశారు. రిఫ్రిజిరేటర్, బెడ్స్, వాషింగ్‌మెషిన్, ర్యాక్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్‌బాబు, రాజనర్సు, తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు చేయూతనివ్వండి

అనాథ పిల్లలకు ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని కాంగ్రెస్ నగర అధ్యక్షులు కాల్వలింగస్వామి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బొంతల రాజేష్ అన్నారు.

కాంగ్రెస్ నాయకుడు అరుణ్‌కుమార్, మానస దంపతుల జన్మదినం సందర్భంగా జీఎం కాలనీలోని అమ్మపరివార్ అనాథ పిల్లల మధ్య కేక్‌కట్ చేసి విద్యార్థుకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాభావంతో పని చేసినప్పుడు సమా జంలో ఉన్న అసమానతలు తొలగిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ ముస్తాఫా, నాయిని ఓదెలు, వీరబోయిన రవియాదవ్, ఎంచర్ల మహేష్, శ్రీనివాస్, సాగర్, సుమంత్, పుణ్యవతి, ప్రమీల, భరత్, లోకేష్,తదితరులు పాల్గొన్నారు.

బిట్స్

బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించిన న్యాయమూర్తులు

కళ్యాణ్‌నగర్, జనవరి 6: గోదావరిఖని సింగరేణి జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో బ్యాడ్మింటన్ కోర్టులో శనివారం న్యాయవాదుల బ్యాడ్మింటన్ పోటీలను గోదావరిఖని జిల్లా 6వ అదనపు న్యాయమూర్తి సాంబశివరావు నాయుడు, గోదావరిఖని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం అరుణ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు క్రీడా పోటీలను నిర్వహిస్తోంది. కార్యక్రమంలో బార్ సోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మేడ చక్రపాణి, సంజయ్‌కుమార్, న్యాయవాదులు పాల్గొన్నారు.

నేత్రదానం

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 6: తల్లి మరణానంతరం ఆమె నేత్రాలను దానంచేశాడు కాలనీకి చెందిన బింగి రవీందర్. ఓసీపీ-1లో క్లర్క్‌గా పనిచేస్తున్న రవీందర్ తల్లి రుక్కమ్మ శనివారం తెల్లవారుజామున అనారోగ్యంతో కన్నుమూసింది. సదాశయఫౌండేషన్ సూచన మేరకు నేత్రాలను దానం చేయడానికి అంగీకరించగా, వాసన్‌ఐ బ్యాంక్ సిబ్బంది రుక్కమ్మ నేత్రాలను సేకరించారు. విషాదంలోనూ సమాజ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని తల్లి నేత్రాలను దానం చేసిన రవీందర్ కుటుంబాన్ని సదాశఫౌండేషన్ సభ్యులు అభినందించారు.

8న ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికలు

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 6: కాలనీ పట్టణ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికలను ఈ నెల 8న సోమవారం నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ అధ్య క్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రమౌళి, భిక్షపతిలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నూ తనకమిటీ కోసం జరిగే ఎన్నికల్లో కాలనీకి చెందిన ఫొటో, వీడియోగ్రాఫర్లు అందరూ పాల్గొనాలని కోరారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

గోదావరిఖని, జనవరి 6: ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎంపీపీ ఆడెపు రాజేశం టీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. శనివారం పాలకుర్తి మండలం బసంత్‌నగర్‌లో టీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామంలో ఇప్పటి వరకు రూ.1.5కోట్లతో అభి వృద్ధి జరిగిందని, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్, సీఎం రిలీఫ్‌ఫండ్‌తోపాటు బండలవాగు ప్రాజెక్టు కోసం రూ.90కోట్లు కేటాయించారన్నారు. ఎమ్మెల్యే సత్యనారాయణ సహకారంతో మండలాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజ్‌కుమార్, ఎంపీటీసీ దేవానందుల రాజమొగిలి, నాయకులు బొడ్డు రాయమల్లు, పొన్నం సత్తెయ్య, కొండ నారాయణ, రాజేశం, ముత్యం సంతోష్ గౌడ్, కొమురయ్య పాల్గొన్నారు.

పెద్దపల్లి

నేడు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేత

కాల్వశ్రీరాంపూర్, జనవరి 6: మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అర్హులైన వారికి ఆదివారం పెద్దపల్లిలోని అమర్‌చంద్ కల్యాణ మండపంలో అందిస్తున్నట్లు తహసీల్దార్ రామ్మోహన్ తెలిపారు. కాల్వశ్రీరాంపూర్‌లో ఐదుగురికి, పెద్దంపేటలో ఒకరికి, ఇద్లాపూర్‌లో ఇద్దరు, రాతుపల్లిలో ఇద్దరు, వెన్నంపల్లిలో ఐదుగురు కూనారంలో ఒకరికి, పందిల్లలో ముగ్గురు, గంగారంలో ఐదుగురు, పెగడపల్లిలో నలుగురు, మడిపల్లిలో ముగ్గురికి చెక్కులు అందజేయనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. చెక్కులు తీసుకునేందుకు లబ్ధిదారులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

కాలువలు ఇలా.. నీరు పారేదెలా..?


అరెపల్లి, నీరుకుల్ల రోడ్డులో దెబ్బతిన్న కాలువ

సుల్తానాబాద్, జనవరి 5: పూడుకుపోయిన ఎస్సారెస్పీ కాలువలను మరమ్మతు చేయక పోవడంతో విడుదలైన నీరు వృథా అవుతోంది. సుల్తానాబాద్‌తో పాటు నాలుగైయిదు మండలాల రైతులకు సాగునీటి సరఫరా చేసే డీ-86 ప్రధాన కాలువ నిర్వహణ పట్ల సంబం ధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదు. ఈ రబీ సీజన్‌లో నీటి నిలువలు తక్కువగా ఉండడం, అనుకున్న దానికన్న తక్కువ క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో అసలు పంట పొలాలకే చేరకోలేదు. నీటి విడుదల అనంతరం తలెత్తిన సాంకేతిక సమస్యల వలన నీరు రాక ప్రభుత్వం లక్ష్యం నీరుకా రింది. అసలు కాలువలు తడవలేదు. కాలువ లకు మరమ్మతులు చేసి ఉంటే ఈ పరిస్థితి తలెత్తేది కాదు. ఇప్పటికే రైతులు వరి, మొక్కజొన్న పంటలు వేశారు. మరోవైపు గ్రామాల్లో నాట్ల ప్రక్రియ జోరుగా సాగుతున్నది. రైతు లందరు రెండో విడత నీటి కోసం ఎదురు చూస్తున్నారు. ప్రధాన కాలువ ఆరంభం నుంచి చివరి వరకు మరమ్మతులు చేపట్టేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. నిధులు కూడా మంజూరయ్యాయి. కానీ మరమ్మతులను ప్రారంభించలేదు.

రైతుల సౌలభ్యం కోసమే మరమ్మతులు ఆలస్యం

సతీష్, ఎస్సారెస్పీ ఈఈ



రబీ సీజన్‌లో రైతులు వేసుకున్న పంటలకు సాగునీరు అందించిన తరువాతనే కాలువలకు మరమ్మతులు చెపడుతాం. రైతుల సౌలభ్యం కోసమే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. మార్చి చివర, ఏప్రిల్ నెలలో మరమ్మతులు పూర్తి చేస్తాం. సుల్తానాబాద్ డివిజన్ పరిధిలోని కాలువల మరమ్మతుకు రూ.9 కోట్లు విడుదలయ్యాయి.

పూడుకుపోయిన కాలువలు

అన్నాడి మహిపాల్ రెడ్డి, రైతు, రేగడిమద్దికుంట



ప్రధాన కాలువ నిర్వహణ అధ్వానం. ఉప కాలువల పరిస్థితి మరీ దారుణం. గ్రామ పరిధిలోని 31 ఎల్ ఉపకాలువ పూడికలు లేక నీటి ప్రవాహం సరిగాలేదు. వంతెన గోడకూలి కాలువలోనే పడింది. దీంతో కాలువనీరు రాక పొలాలకు రావడం లేదు. చిన్న కాలువలు పూడికలతో నిండుకున్నాయి. అధికారులు పట్టిం చుకోవడం లేదు.

ఇంటర్వ్యూ



వేసవిలో ఆరు తడి పంటలు వేసుకోవాలి

కమలాకర్, వ్యవసాయ అధికారి

ఈ సీజన్‌లో రైతులకు ఎలాంటి సూచనలు ఇస్తున్నారు..?

ఈ సీజన్‌లో రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలి. వరి మాగాణిలో దుక్కి దున్నకుండా మొక్కజొన్న సాగు చేస్తే తక్కువ నీరు, తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి వస్తుంది.

సబ్సిడీ విత్తనాలు అందిస్తున్నారా..?

ఈ సీజన్‌లో రైతులకు సబ్సిడీపై వేరుశనగ విత్తనాలు అందజేశాం.

సేంద్రియ వ్యవసాయంపై అధికారులు అవగాహన కల్పిస్తున్నారా?

శాస్త్రవేత్తలతో గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నాం. సేంద్రియ వ్యవసాయం చేసే విధానంపై కూడా శిక్షణ ఇస్తున్నాం.

భూసార పరీక్షలు ఎక్కడ నిర్వహిస్తున్నారు?

మండలంలోని పెగడపల్లి, కాల్వశ్రీరాంపూర్, కూనారం, మల్యాల గ్రామాల్లో భూసార పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశాం.

- కాల్వశ్రీరాంపూర్

సేంద్రియ వ్యవసాయంపై అవగాహన సదస్సు

కాల్వశ్రీరాంపూర్, జనవరి 6: మండలంలోని పెగడపల్లి గ్రామంలో శనివారం సేంద్రియ వ్యవసాయంపై అవగాహన సదస్సు జరిగింది. పరంపరాగత్ కృషి వికాస యోజన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కేవీకే జమ్మికుంటకు చెందిన శాస్త్రవేత్త డీ నరేష్ మాట్లాడారు. పురుగు మందులు, తెగులు మందులు, అతిగా మోతాదుకు మించి వాడటం వలన నేల స్వభావం దెబ్బతింటుందన్నారు. సేంద్రియ వ్యవసాయంలో భాగంగా వర్మికంపోస్టు, పచ్చిరొట్ట, ఎరువులు, జీవన ఎరువులు, పంట వ్యర్థాలను నేలలో కలియదున్నడం మొదలగు విషయాలను రైతులకు వివరించారు. భూ ఆరోగ్య పత్రాలు, జీవ శిలీంధ్రనాశిని, వర్మికంపోస్టు తయారు చేసుకునే విధానం వివరించారు. అనంతరం వర్మిబెడ్స్ రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్, జడ్పీటీసీ లంక సదయ్య, ఏడీఏ జాకీర్అలీ, ఏఓ కమలాకర్, సర్పంచ్ గొడుగు లక్ష్మీరాజ్‌కుమార్, ఎంపీటీసీ లలిత రాంచంద్రం, ఉపసర్పంచ్ జంగ తిరుపతిరెడ్డి, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.


రైతులకు పత్రాలు అందిస్తున్న ఎంపీపీ సారయ్యగౌడ్

'మందకృష్ణ మాదిగ అరెస్టు అప్రజాస్వామికం'


తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కాల్వశ్రీరాంపూర్, జనవరి 6: మందకృష్ణ మాదిగ అరెస్టు అప్రజాస్వామికమని ఎమ్మార్పీఎస్ నాయకుడు అంబాల రాజేందర్ అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో మందకృష్ణ మాదిగను విడుదల చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఆయన తహసీల్దార్ రామ్మోహన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంబాల రాజేందర్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ శాంతియుతంగా ఎమ్మార్పీఎస్ జాతీయ భవనంలో దీక్ష చేస్తుండగా ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసిందన్నారు. మంద కృష్ణ మాదిగను జైల్లో పెడితే మాదిగజాతికి టీఆర్ఎస్ ప్రభుత్వం సంకెళ్లు వేసి జైల్లో పెట్టినట్లే అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వంపై మాదిగ జాతి అంతా ఏకతాటిపై నిలబడి పోరాటం చేయాలన్నారు. మందకృష్ణ మాదిగను విడిచి పెట్టకుంటే గ్రామగ్రామాన ఉద్యమం ఉధృతం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్ నాయకులు ఈర్ల శ్రీనివాస్, చల్ల రాయమల్లు, పాల రాజేశం, మంథని రామస్వామి, బైరి రామ్మూర్తి, తాండ్ర సురేష్, బెజ్జాల ప్రభాకర్, తిప్పారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రంగంపల్లిలో రంగవల్లుల పోటీలు

పెద్దపల్లి రూరల్, జనవరి 6: మండలంలోని రంగంపల్లి గ్రామంలో శనివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ సునిత ముఖ్య అతిథిగా హాజరై న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. అనంతరం ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి ఎంపీపీ సునిత బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూదరి మహేందర్, గాదె మాధవి, వేముల రాజు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు పత్రాలు అందిస్తున్న ఎంపీపీ సారయ్యగౌడ్

సంక్షిప్త వార్తలు

ఎలిగేడు, లాలపల్లిలో రెవెన్యూ గ్రామసభలు

ఎలిగేడు, జనవరి 6: మండల కేంద్రంతో పాటు లాలపల్లి గ్రామంలో శనివారం భూరికార్డు శుద్ధీకరణ రెవెన్యూ గ్రామ సభలు జరిగాయి. అధికారులు రైతులకు పహణీ, 1బీ నకళ్లను అందించారు. వాటిలో ఏమైనా పొరపాట్లు ఉంటే సవరించుకునే అవకాశం ఉందని, రైతులు వారి ఖాతాలు, సర్వే నెంబర్ వారీగా భూముల వివరాలను సరిచూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు మండిగ రాజనర్సు, కొరుకంటి వెంకటేశ్వర్‌రావు, చిగుర్ల లావణ్యక్రాంతికుమార్, ఆర్ఐ అమ్జద్, వీఆర్వోలు వెంకట్రావ్, సురేష్, సురేందర్, తిరుపతి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతను సన్మానించిన బీసీ సంక్షేమ సంఘం

పెద్దపల్లి రూరల్, జనవరి 6: మండలంలోని చందపల్లిలో శనివారం సావిత్రి బాయి పూలే అవార్డు గ్రహీత శీలారపు రజితను బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ సమాజంలో మార్పు మహిళలతోనే వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గంగుల భారతి వెంకటేష్, వార్డుసభ్యులు బత్తుల కనుకయ్య, నెత్తల సతీష్, బీమోజు సురేష్, గార్ల స్వప్న, అనాసి శోభ, రాజం రజిత, రాజం మహేశ్వరి, శీలారపు రాంబాబు, ముత్తమ్మ, అనాసి గోపి పాల్గొన్నారు.

అభినందించిన ఎమ్మెల్యే


అవార్డు గ్రహీతలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

పెద్దపల్లి రూరల్, జనవరి 6: మండలంలోని పలు గ్రామాలకు చెందిన అవార్డు గ్రహీతలను శనివారం ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సన్మానించి, అభినందించారు. ఇటీవల రజిత, జ్యోతి, విజయలక్ష్మి, దుర్గమ్మ, రాధిక, ప్రవంతిలు సావిత్రి బాయి పూలే అవార్డులు అందుకున్నారు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే ఇంటి వద్ద వారిని సన్మానించి, అభినందించారు.

కవి సురేష్‌కు సన్మానం

సుల్తానాబాద్, జనవరి 6: జగిత్యాల జిల్లా రాయికల్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన అక్షర సమ్మేళనం కార్యక్రమంలో మండలానికి చెందిన కవి, రచయిత సురేష్‌ను ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సన్మానించి, ప్రశంసాపత్రాన్ని అందించారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి జరిగిన ఈ కార్యక్రమంలో సురేష్ చదివిన కవితా సంకలనాన్ని ప్రచురితమైనందుకు ఆయన్ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, రచయిత వాసాల లక్ష్మీనారాయణ, పలువురు కవులు, రచయితలు పాల్గొన్నారు.

సినిమా గైడ్

సంగీత - ఒక్క క్షణం

శ్రీనివాస- ఎంసిఎ-మిడిల్ క్లాస్ అబ్బాయి

ఎమ్మెస్సీ సైకాలజీ ప్రాక్టికల్ తరగతులు ప్రారంభం

గణేశ్‌నగర్, జనవరి 6: పీజీ ద్వితీయ సంవత్సరం ఎంఎస్సీ సైకాలజీ ప్రాక్టికల్ తరగతులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అకాడమిక్ భవనం రూం నెం. 223 మొదటి అంతస్తు జూబ్లీ హిల్స్ హైదరాబాద్‌లో 2015 బ్యాచ్ విద్యార్థులకు తరగతుల జరుగతాయని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాంతీయ సమన్వయ కేంద్రం జిల్లా సహాయ సంచాలకులు డాక్టర్ ఇ రాజేందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తరగతులు ఈ నెల 22 నుండి 27వ తేదీ వరకు ఉదయం 10:30 గంటల నుండి 5గంటల వరకు జరుగుతాయని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు హాజరు కావాలని కోరారు.

మరణంలోనూ ఆమె అనాథే...

» మృతదేహాన్ని ఇంటికి తీసుకురాకుండానే అంత్యక్రియలు » మారేడుగొండలో కొనసాగుతున్న మూఢనమ్మకాలు

పెద్దపల్లి టౌన్, జనవరి 6: గ్రామ అనవాయితీ ఓ అనాథ మహిళను మరణంలో కూడా మళ్లీ అనాథను చేసింది. గ్రామానికి అరిష్టం జరుగుతుందని కొన్నేళ్లుగా గ్రామంలో కట్టుబాట్లు పెట్టుకొని మూఢనమ్మకాలను పాటిస్తున్నారు. ప్రపంచం ఆధునీకరణ చెంది మానవుడు అంతరిక్షం వైపు దూసుకెళ్తుంటే ఇక్కడ మాత్రం వెనుకటి రోజులు తలపింపజేస్తున్నారు. మూఢ నమ్మకాలపై పోలీసులు, అధికారులు అవగాహన సదస్సులు నిర్వహించినా మార్పు రావడంలేదు.

జిల్లా కేంద్రానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న పెద్దపల్లి మండలం మారేడుగొండ గ్రామంలో ఒక మూఢచారం కొనసాగుతున్నట్లు గ్రామస్థుల ద్వారా తెలిసింది. గ్రామం బయట ఎవరైనా మరణిస్తే ఆ మృతదేహాన్ని ఇంటికి తీసుకువస్తే అరిష్టం జరుగుతుందని, ఇల్లు వదిలి పెట్టాల్సి వస్తుందని ఊరి బయటే శ్మశాన వాటికల సమీపంలోకి తీసుకెళ్లి తర్వాత ఖననం చేస్తారని పలువురు గ్రామస్థులు తెలిపారు. ఆ గ్రామానికి చెందిన వ్యక్తి అనారోగ్యంతో ఆసుపత్రిలో మరణించినా.. రోడ్డు ప్రమాదంలో మరిణించినా గ్రామంలోకి శవాన్ని తీసుకురానివ్వని ఆనవాయితీ కొనసాగుతోంది. ఎంతటి వారైనా బయట మరణిస్తే గ్రామ శివారులోని తాటి చెట్ల వద్దనే బంధువుల, గ్రామస్థుల సందర్శణార్థం ఉంచుతారు. అక్కడి నుంచే శ్మశానానికి తీసుకెళ్లి అంత్యక్రియలు చేస్తారు.

గోదావరిఖనికి చెందిన కోమల చిన్న తనంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మారింది. బంధువులే ఆమెను పెంచారు. ఆమెకు మారేడుగొండ గ్రామానికి చెందిన పెనుగొండ శివతో ఎనిమిది నెలల క్రితం వివాహం జరిగింది. కోమల గర్భం దాల్చినప్పటి నుంచి అనారోగ్యంతో బాధపడుతోంది. ఏడు నెలల గర్భవతిగా ఉన్న కోమలకు ఆరోగ్యం సహకరించకపోవడంతో ఇటీవల గోదావరిఖని, కరీంనగర్, వరంగల్ ఎంజీఎమ్ ఆస్పత్రిలో చికిత్స చేయించారు. కొద్ది రోజుల పాటు చికిత్స పొందిన కోమల శనివారం ఉదయం ఎంజీఎంలో మరణించింది. ఆమె శవాన్ని గ్రామానికి తీసుకువచ్చి పెద్దలతో చర్చించారు. గర్భంతో ఉండడం వల్ల గ్రామ కట్టుబాట్లను మరింత కట్టుదిట్టం చేసినట్లు తెలిసింది. గ్రామ కట్టుబాట్ల ప్రకారం కోమల మృతదేహాన్ని తాటి చెట్ల వద్ద ఉంచి కడుపులో బిడ్డతో సహా ఖననం చేశారు. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి అనాథ అయిన కోమల మరణంలోనూ మళ్లీ అనాథ అవడం స్థానికులను కలిచి వేసింది.


కోమల మృతదేహం

పెళ్లి పేరిట మోసం...

అత్యాచారం కేసు నమోదు

కరీంనగర్ క్రైం, జనవరి 6: పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనను మోసం చేశాడని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొత్తపల్లి ఠాణాలో పోలీసులు పండుగ శ్రావణ్‌పై అత్యాచారం కేసు నమోదు చేశారు. సిరిసిల్ల జిల్లాకు చెందిన బాధిత యువతి(27)ను పదేళ్ల క్రితం ప్రేమిస్తున్నానని కొత్తపల్లి మండలం మల్కాపూర్‌కు చెందిన పండుగ శ్రావణ్ లైంగికదాడి చేశాడు. పెళ్లి విషయం అడిగేసరికి చంపుతామని బెదిరించారు. బాధితురాలి ఫిర్యాదుతో శ్రావన్‌తోపాటు గంగవ్వ, పండుగ నర్సయ్యపై కేసు నమోదు చేవామని పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

» నిందితులపై హత్య కేసు నమోదు

కోల్‌సిటీ, జనవరి 6: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా గోదావరిఖని హనుమాన్ నగర్‌లో గత డిసెంబర్ 31వ తేదిన జరిగన ఘర్షణలోతీవ్రంగా గాయపడిన ఇరుగురాళ్ల సతీష్(23) అనే యువకుడు చికిత్సపొందుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో మృతి చెందాడు. మల్లికార్జున్‌నగర్‌కు చెందిన సతీష్ అతని స్నేహితుడు వంశీతో కలిసి హనుమాన్‌నగర్‌లో ఇతర స్నేహితులతో విందులో పాల్గొనేందుకు వచ్చాడు. ఈ సందర్భంగా వంశీ, సతీష్‌లు బొమ్మక సందీప్ ఇంటి ముందు కూర్చొని మద్యం సేవించేందుకు ప్రయత్నించగా ఇంటి యజమాని సందీప్ వంశీ, సతీష్‌లతో గొడవ పడ్డాడు. సతీష్, సందీప్‌లు ఘర్షణ పడుతుండగా వంశీ అక్కడి నుంచి పారిపోయి దగ్గరలో ఉన్న స్నేహితులను తీసుకువచ్చాడు. ఇంతలోనే సందీప్ మేనమామ రాజేందర్ ఇంట్లో నుంచి క్రికెట్ బ్యాట్ తీసుకువచ్చి సతీష్ తలపై కొట్టాడు. దీంతో తీవ్రంగా గాయపడ్డ సతీష్ అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. చికిత్స నిమిత్తం అతడిని హైదరాబాద్‌కు తరలించారు. పోలీసులు ఐపీసీ 324సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. శనివారం గాయపడ్డ సతీష్ మృతి చెందడంతో నిందితులపై హత్య కేసు నమోదు చేశారు. కాగా ఈ ఇద్దరితో పాటు మరికొందరు ఈ హత్యలో భాగస్వామ్యులైనట్టు సతీష్ కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కాగా మృతుడి తండ్రి నర్సయ్య రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పారిశుధ్య విభాగంలో అవుట్ సోర్సింగ్ డ్రైన్ క్లీనర్‌గా పని చేస్తున్నాడు.


సతీష్ (ఫైల్)

రీసైక్లింగ్‌కు తరలిస్తున్న సబ్సిడీ గొర్రెల పట్టివేత

» ఇద్దరిపై కేసు నమోదు

ఓదెల, జనవరి 6: మండలంలోని హరిపురం నుంచి రీసైక్లింగ్‌కు తరలిస్తున్న 41 సబ్సిడీ గొర్రెలను శానగొండ వద్ద శనివారం పట్టుకొని ఇద్దరిపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ ప్రసాదరావు తెలిపారు. ఏఎస్ఐ కథనం ప్రకారం.. ఓదెల మండలం హరిపురానికి చెందిన మకోటి మహేష్, కర్రె స్వామికి ప్రభుత్వం సబ్సిడీ గొర్రెలను శానగొండ అనుబంధ గ్రామం గొల్లపల్లికి చెందిన జంపయ్య, సదయ్యకు విక్రయించడానికి తరలిస్తున్నారు. ఈ మేరకు అందిన సమాచారంతో వారిని పట్టుకోగా సబ్సిడీ గొర్రెలు లభ్యమయ్యాయి. వాటిని స్వాధీనం చేసుకొని హరిపురం యాదవ సొసైటీకి అప్పగించామని ఏఎస్ఐ తెలిపారు. పశువైద్యాధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రభుత్వాన్ని మోసగించిన మహేష్, స్వామిలపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

పట్టుబడిన అంతర్‌జిల్లా బైక్ దొంగ

ముస్తాబాద్, జనవరి 6: ముస్తాబాద్ పోలీసులకు సిద్దిపేట జిల్లాకు చెందిన బైక్ దొంగ చిక్కాడు. శనివారం సాయంత్రం ప్రధాన రహదారిపై అనుమానస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని సీసీ ఫూటేజీల్లో ఎస్సై ప్రవీణ్ గమనించాడు. వెంటనే అతడిని పట్టుకొని విచారించినట్లు తెలిసింది. రెండు ద్విచక్రవాహనాలను సైతం స్వాధీన పరుచుకొని విచారిస్తున్నట్లు తెలిసింది.

మాజీ ఏఎస్ఐ మోహన్‌రెడ్డిపై మరో కేసు నమోదు

» గట్టయ్య ఆస్తి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ రద్దుచేసుకున్న బినామీ సంగీత

కరీంనగర్ క్రైం జనవరి 6: అక్రమ వడ్డీ వ్యాపారానికి సంబంధించి మాజీ ఏఎస్ఐపై బి మోహన్‌రెడ్డిపై కరీంనగర్ రెండో ఠాణాలో శనివారం మరో కేసు నమోదైంది. సీఐ టి మహేష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్‌లోని జ్యోతినగర్‌కు చెందిన గుర్రం అమరేంద్ర 2009లో మోహన్‌రెడ్డి వద్ద 8 శాతం వడ్డీకి 13 లక్షలు అప్పుగా తీసుకున్నది. ష్యూరిటీగా 7 చెక్స్, 6 ప్రాసంరిరోట్లు, ఖాళీ బాండ్‌పేపర్స్, తెల్లకాగితాలపై సంతకాలు చేయడంతోపాటు ఆమె పేరిట మంకమ్మతోటలో ఉన్న కోటి రూపాయల విలువైన ఇంటిని మోహన్‌రెడ్డి బినామి బత్తిని తిరుపతిగౌడ్ పేరిట 209 ఆగస్టు 12న జీపీఏ చేసింది. 13 లక్షలకు నెలకు 1.04 లక్షల వంతున వడ్డీ కింద 8 నెలల వడ్డీ 8.32 లక్షలతోపాటు అప్పు బాపతు 6 లక్షలు చెల్లించారు. మొగతా 7 లక్షల అప్పు, వడ్డీ మరో రెండు నెలల్లో చెల్లిస్తామని చెప్పినా వినకుండా ఏఎస్ఐ మోహన్‌రెడ్డి, అతడి అనుచరులు 2010 జూన్ 6న ఇంటికి వచ్చి దౌర్జన్యం చేశారు. రివాల్వర్‌తో బెదిరించి బంగారం, వెండి ఆభరణాలతో పాటు స్కూటీని బలవంతంగా తీసుకెళ్లారు. బత్తిని తిరుపతిగౌడ్ పేరిట జీపీఏగా ఉన్న అమరేంద్రి ఇల్లును జూలై 21న పింగిలి అలియాస్ అయిరెడ్డి శ్యామలాదేవి పేరిట రిజిస్ట్రేషన్ చేయించారు. డబ్బులు, బంగారం, వెండితో తీసుకున్న అప్పు చెల్లించినా తన ఇంటిని తిరిగి తనకు ఇవ్వకుండా చంపుతానని బెదిరించి కబ్జా చేసిన మోహన్‌రెడ్డితో పాటు అతడి బినామీలు, అనుచరులపై చర్యలుతీసుకోవాలని బాధితురాలు గుర్రం అమరేంద్రి ఇచ్చిన ఫిర్యాదుతో మోహన్‌రెడ్డి, బత్తిని తిరుపతి గౌడ్, ఆర్ నర్సింగం, ఇట్టిరెడ్డి శ్రీపాల్‌రెడ్డి, పుర్మ శ్రీధర్ రెడ్డి, పర్మిందర్‌సింగ్, పులుగం మల్లేశం, బొబ్బల మహేందర్‌రెడ్డి, పర్శరాం గౌడ్, పూదరి శ్రీనివాస్‌పై పోలీసులు కేసులు నమోదు చేశారు.

పోతర్ల గట్టయ్య ఆస్థి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్‌ను మోహన్‌రెడ్డి బినామి ఇట్టెడి సంగీత శనివారం రద్దుచేసుకున్నది. దీంతో పోతర్ల గట్టయ్య తనకు చెందిన 40 లక్షల ఆస్థి(భవనం) తిరిగి పొందాడు. వివరాల్లోకి వెళితే.. కరీంనగర్‌కు చెందిన పోతర్ల గట్టయ్య 2013 సంవత్సరంలో ఏఎస్ఐ మోహన్‌రెడ్డి వద్ద 12 లక్షలు అప్పుగా తీసుకుని సెక్యూరిటీగా కోతిరాంపూర్‌లోని అతడి భవనాన్ని జీపీఏ అండ్ సేల్‌డీడ్ చేశాడు. ఈ సేల్‌డీడ్ ఆధారంగా మోహన్‌రెడ్డి తన బినామీ ఇట్టెడి సంగీత పేరిట ఆ భవనాన్ని రిజిస్ట్రేషన్ చేయించాడు. అయితే అప్పు తీసుకున్న గట్టయ్య నెలకు 48 వేలు వంతున మార్చి 2013 నుంచి 2015 డిసెంబర్ వరకు అప్పుకు వడ్డీ 15 లక్షలు, అప్పు తీసుకున్న 12 లక్షలు కలిపి మొత్తం 27 లక్షలు మోహన్‌రెడ్డికి చెల్లించాడు. అప్పుచెల్లించిన తర్వాత తన ఇల్లు తనకు రిజిస్ట్రేషన్ చేయాలని కోరగా ఇంకా 20 లక్షలు చెల్లించాలని, లేదంటే చంపుతామని మోహన్‌రెడ్డితోపాటు ఆయన బావమరిది ఇట్టిరెడ్డి శ్రీపాల్‌రెడ్డి, బానాల రమణారెడ్డి, మోహన్‌రెడ్డి భార్య లత, కొడుకు అక్షయ్‌రెడ్డి, బినామీలు ఇట్టెడి సంగీత, ఆమె భర్త ఎల్లారెడ్డిలు బెదిరించారు. మోహన్ రెడ్డి అనుచరుడు పర్మిందర్‌సింగ్‌ను డబ్బుల కోసం గట్టయ్య ఇంటికి పంపించి బలవంతంగా తన ఫైనాన్స్‌కు తీసుకువెళ్లి నిర్బంధించారు. తన తల్లి కర్మకాండ ఉందని ఎంత బతిమాలినా వినకుండా అప్పు చెల్లించనిదే విడిచిపెట్టమని బెదిరించారు. దీనిపై గట్టయ్య కరీంనగర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించగా మోహన్‌రెడ్డి తన అధికారాన్ని దుర్వినియోగం చేసి గట్టయ్య 40 లక్షల ఆస్థిని కబ్జా చేసేందుకు కుట్ర చేశాడని మోహన్‌రెడ్డితోపాటు అయన అనుచరులు, బినామీలపై ఈ నెల 3న ఏసీబీ అధికారులు క్రిమినల్ కేసు నమోదు చేశారు.

దీంతో దిగివచ్చిన మోహన్‌రెడ్డి బినామి అయిన ఆట్టెడి సంగీత శనివారం కరీంనగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంకు వచ్చి తన పేరిట రిజిస్ట్రేషన్ అయిన డాక్యుమెంట్‌ను రద్దు చేసుకున్నది. కాగా మాజీ ఏఎస్ఐ బి మోహన్‌రెడ్డిపై అవినీతి నిరోధకశాఖలో ఆదాయంకు మించి ఆస్తుల కేసుతో పాటు అక్రమ వడ్డీ వ్యాపారంకు సంబంధించి సీఐడీ పోలీసులు 55 కేసులు నమోదు చేయగా ఏసీబీలో మరో ఆరు కేసులు నమోదయ్యాయి.

సంక్షిప్తం

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

ఎలిగేడు, జనవరి 6: మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన శనిగరపు లక్ష్మినారాయణ(50) శుక్రవారం రాత్రి పురుగుల మందు తాగి చనిపోయాడని హెడ్ కానిస్టేబుల్ రవి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్థిక ఇబ్బందులతో జీవితంపై విరక్తి చెందిన లక్ష్మినారాయణ పురుగులమందు తాగాడు. కుటుంబసభ్యులు గమనించి సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా శనివారం సాయంత్రం మృతిచెందాడు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుఒని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

యువకుడి ఆత్మహత్య


జయకుమార్ మృతదేహం

సిరిసిల్ల క్రైం, జనవరి 6 : పట్టణంలోని బైపాస్ రహదారి పక్కన గల ఎస్సీ కాలనీలో ఓ యువకుడు శనివారం ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లాలోని తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన ముద్రకోల జయకుమార్(20) అనే యువకుడు పురుగుమందు తాగి చనిపోయాడు. కుటుంబ సభ్యులు మందలించారని మనస్థాపం చెంది అతడు ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసుల విచారణలో తెలుస్తోంది. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిరిసిల్ల టౌన్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు.

అగ్నిప్రమాదంలో రైతుకు గాయాలు

మంథనిరూరల్, జనవరి 6: మండలంలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన ఇసంపెల్లి పాపయ్య అనే రైతుకు చెందిన ఐదు క్వింటాళ్ల పత్తి శుక్రవారం ఆర్ధరాత్రి ప్రమాదవశాత్తు నిప్పంటుకొని దగ్ధమైంది. మంటలను ఆర్పే ప్రయత్నంలో పాపయ్యకు కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. కుటుంబసభ్యులు అతడిని మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. ఈ ప్రమాదంలో రూ. 30 వేల నష్టం జరిగిందని బాధిత కుటుంబసభ్యులు తెలిపారు. ప్రభుత్వం వారిని ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

బావిలో పడి ఉపాధ్యాయుడి మృతి

చొప్పదండి, జనవరి 6: చొప్పదండిలోని గుమ్లాపూర్ రోడ్డులో వ్యవసాయబావిలో పడి ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు శనివారం మరణించాడు. ఎస్ఐ చంద్రశేఖర్ కథనం మేరకు చొప్పదండికి చెందిన లోక రాజేశ్వర్ రెడ్డి(52) తన వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తూ కాలుజారి పడి మరణించాడు. రాజేశ్వర్ రెడ్డి ధర్మారం మండలం దొంగతుర్తి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.


కోడుముంజ రీచ్‌ను పరిశీలిస్తున్న టీఎస్ఎండీసీ అధికారులు

టీఎస్ఎండీసీ పరిధిలోకి ఇసుక రీచ్‌లు

సిరిసిల్ల, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మానేరు వాగులో ఇసుక రీచ్‌ల వద్ద జరుగుతున్న దోపిడీ నివారణపై అధికార యంత్రాంగం కదిలింది. శనివారం టీఎస్ఎండీసీ ఎండీ ఆదేశాల మేరకు జనరల్ మేనేజర్ రాజేందర్‌రెడ్డి, ప్రాజెక్ట్ అధికారి తారక్‌నాథ్‌రెడ్డి, మైనింగ్ ఏడీ సైదులు, సిరిసిల్ల శివారులోని కోడుముంజ రీచ్‌లను పరిశీలించారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలకు ఇరిగేషన్, ఇతర ప్రైవేటు రంగాలకు అందించే ఇసుకరీచ్‌లన్నీ టీఎస్ఎండీసీ పరిధిలోకి తీసుకరావడంతో పాటు ఆన్‌లైన్ విధానాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించారు.

రెండు మూడు రోజుల్లోనే ఆన్‌లైన్ విధానం ప్రారంభం కానున్నట్లు అధికారులు తెలిపారు.

మిషన్ కాకతీయ నాలుగో విడతకు గ్రీన్‌సిగ్నల్

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

మిషన్ కాకతీయ నాలుగో విడతకు ఫిబ్రవరిలో శ్రీకారం చుట్టనున్నారు. ఇందుకోసం ప్రభుత్వం వడివడిగా నిర్ణయాలు తీసుకుంటుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో 301 చెరువుల పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు 76 కోట్ల 56 లక్షల రూపాయలు వెచ్చించేందుకు వీలుగా పరిపాలనా అనుమతులను మంజూరు చేసింది. మూడు విడతలుగా చేపట్టిన పనులు కొనసాగుతుండగానే వాటిని వేగవంతం చేస్తూ నాలుగో విడత పనులను చేపట్టేందుకు ఉత్తర్వులు జారీ చేసింది.

● 15లోగా టెండర్లు

ఈనెల 15వ తేదీలోగా టెండర్లను పిలిచి ఫిబ్రవరి నెలారంభం నుంచి పనులు చేపట్టేందుకు నీటిపారుదలశాఖ ఏర్పాట్లు చేస్తున్నది.

- కరీంనగర్ జిల్లా పరిధిలో 3 కోట్ల 60 లక్షలతో 20 చెరువులు
- జగిత్యాల జిల్లాలో 16 కోట్ల 73 లక్షల అంచనా వ్యయంతో 88 చెరువులు
- పెద్దపల్లి జిల్లాలో 44 కోట్ల 92 లక్షలతో 150 చెరువులు
- రాజన్నసిరిసిల్లలో 11 కోట్ల 24 లక్షల రూపాయలతో 43 చెరువుల పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతులను జారీ చేసింది.

నాలుగో విడతలో కరీంనగర్ జిల్లాలో 218 పనులను, పెద్దపల్లి జిల్లాలో 176 పనులను, జగిత్యాల జిల్లాలో 154 పనులను, రాజన్నసిరిసిల్ల జిల్లాలో 58 పనులను చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రస్తుతం 301 పనులకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులను ఇచ్చింది. మిగిలిన అన్ని పనులకు దశలవారీగా పరిపాలనా అనుమతులు వస్తాయని నీటిపారుదల శాఖ అధికారులు చెబుతున్నారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 5,998 చెరువులు, కుంటలు ఉండగా జిల్లాల విభజనతో సిద్ధిపేట, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్ అర్బన్ జిల్లాలకు కొన్ని చెరువులు, కుంటలు వెళ్లిపోయాయి. కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల్లో 4,445 చెరువులు, కుంటలు ఉన్నాయి. వీటిలోనుంచి గత మూడు విడతల్లో 2,171 చెరువులకు మరమ్మతు, పునరుద్ధరణ పనులను చేపట్టారు. నాలుగో విడత 643 చెరువుల పునరుద్ధరణకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మూడు విడతల్లో 2,171 చెరువు పనులకు 795.95 కోట్లు అంచనా వేశారు. మొదటి విడతలో 643 చెరువులకు గాను 631 పనులు పూర్తయ్యాయి. రెండో విడతలో 863 చెరువులు పునరుద్ధరణ పనులు చేయాల్సి ఉండగా 859 చెరువుల పనులను మాత్రమే ప్రారంభించారు. అందులో 581 చెరువు మరమ్మతులు, పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయి. మిగతావి ఇంకా పూర్తి కావాల్సి ఉంది. మూడో విడతలో 664 చెరువులకు ప్రభుత్వం ఆమోదం తెలిపినప్పటికి 654 చెరువులకు టెండర్లు పిలిచి 649 పనులను మాత్రమే మొదలుపెట్టారు. మొత్తం మూడు విడతల్లో జిల్లాలో 2171 చెరువులకు గాను 1212 చెరువుల పనరుద్ధరణ పనులు పూర్తయ్యాయి. ఇందుకోసం అధికారులు ఇప్పటి వరకు 213.95 కోట్ల రూపాయలను కాంట్రాక్టర్లకు చెల్లించినట్లు తెలిసింది. వివిధ స్థాయిల్లో ఉన్న 859 పనులతోపాటు నాల్గవ విడత 643 చెరువుల పునరుద్ధరణ పనులు పూర్తయ్యేందుకు అధికారులు ప్రత్యేక చర్య తీసుకోవాల్సి ఉంది.



● నాణ్యతపై అనుమానాలు

కరీంనగర్, జగిత్యాల జిల్లాల్లో చాలాచోట్ల చేపట్టిన మిషన్ కాకతీయ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని, నామమాత్రంగా మట్టి తరలింపు చేపట్టి బిల్లులు పొందినట్లు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల రికార్డుల్లో వెల్లడయింది.

కాంట్రాక్టర్లు, అధికారుల మధ్య అవగాహనతోనే ఈ అవినీతి జరిగినట్లు ఆరోపణలున్నాయి. చెరువులకు సంబంధించిన తూములు, అలుగుల నిర్మాణంలో నాణ్యతా సరిగా ఉండడం లేదని చెరువు కట్టల ఎత్తు పెంచడం లో కూడా నిబంధనలు ఉల్లంఘించారని ఫిర్యాదులున్నవి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మిషన్ కాకతీయ నాల్గవ విడత పనుల్లోనైనా నాణ్యతా ప్రమాణాలను పాటించేలా, పనులు వేగంగా చేపట్టి నిర్ణీత వ్యవధిలోగా పూర్తయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందనే భావన వ్యక్తమవుతోంది.

'మిషన్ భగీరథ పనులు వేగవంతం చేయాలి'

తిమ్మాపూర్, జనవరి 6: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మిషన్ భగీరథ పనులను వేగవంతం చేయాలని మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి అధికారులను ఏజెన్సీలను ఆదేశించారు. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి స్మితాసబర్వాల్‌తో కలిసి మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి మండలంలోని అల్గునూర్ గ్రామ శివారులో గల రా వాటర్ పంప్‌హౌస్, సంపును శనివారం పరిశీలించారు. అనంతరం ఎల్ఎండీ కాలనీలోని మిషన్ భగీరథ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఆవరణలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నెల 1 నుంచి 25 వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బల్క్ వాటర్ ట్రయల్ రన్‌లు చేయాలన్నారు. 30వ తేదీ లోగా అన్ని గ్రామాలకు నీరు చేరేటట్లు చూడాలని అధికారులను ఆదేశించారు. హుజురాబాద్‌లో పైపులైన్ పనులు, రోడ్డు వెడల్పు పనులు ఉండడం వల్ల అక్కడ పనులు మందకోడిగా సాగుతున్నాయని అధికారులు ప్రశాంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి స్మితాసబర్వాల్ మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్‌ని వెంట తీసుకు వెళ్లి తక్షణమే రోడ్డు వెడల్పు పనుల ఇబ్బందులను తొలగించుకొని ఈ నెల 25 లోపు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్ఎండీ నుంచి 664 హ్యాబిటేషన్లకు నీరు అందిస్తున్నామని ఎల్ఎండీ వద్ద గల వాటర్ కలెక్షన్ వెల్‌లో ఈ నెల 15లోగా మోటారు పంపుల బిగింపు పూర్తి అవుతుందని తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గ పరిధిలో 230, హ్యాబిటేసన్లకు, జనవరి 22న బల్క్ వాటర్ ట్రయల్ రన్ నిర్వహిస్తామన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని 291 హ్యాబిటేషన్లకు ఎల్ఎండీ నుంచి నీటి సరఫరా జరుగుతుందని, 7-8 కిలోమీటర్ల పైపులైన్ పనులు మిగిలి ఉన్నాయని, అదనపు టీంలను ఏర్పాటు చేసి ఈ నెల 25న ట్రయల్ రన్ నిర్వహిస్తామని తెలిపారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో 133 హ్యాబిటేషన్లకు తాగునీరు అందించడానికి 25న ట్రయల్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలోని 56 హ్యాబిటేషన్లలో పనులు పూర్తయి ట్ర యల్ రన్ కూడా నిర్వహించామన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 108 గ్రామాలకు తాగునీరు అందించడానికి 8 కిలోమీటర్ల పైపులైన్ పనులు మిగిలి ఉన్నాయని, వాటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి జనవరి 25న ట్రయల్ రన్ నిర్వహించాలని ఆదేశించారు.


సమావేశంలో మాట్లాడుతున్న మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి

రామగుండం నియోజకవర్గంలో 50 హ్యాబిటేషన్లకు జనవరి 20న, మంథని నియోజకవర్గంలో 151 హ్యాబిటేషన్లకు జనవరి 25న, సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గంలోని 468 హ్యాబిటేషన్ల్‌కు జనవరి 15న, చొప్పదండి నియోజకవర్గంలోని 163 హ్యాబిటేషన్లకు జనవరి 25న , డబ్బా సెగ్మంట్‌లో జనవరి 22న ట్రయల్ రన్ నిర్వహించాలని అధకారులను ఆదేశించారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలో పైపులైన్ నిర్మాణ పనులు పూర్తయ్యాయన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ జిల్లాలో కొత్తగా మంజూరైన జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూమని కొత్త చట్టం ప్రకారం సేకరించాలనికలక్టర్లకు సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను మంత్రులు పరిశీలించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్, ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, మానకొండూర్, కరీంనగర్, పెద్దపల్లి, మంథని, కోరుట్ల శాసనసభ్యులు రసమయి బాలకిషన్, గంగుల కమలాకర్, దాసరి మనోహర్‌రెడ్డి, పుట్ట మధు, కె విద్యాసాగర్‌రావు, సిద్దిపేట, జగిత్యాల కలెక్టర్లు వెంకట్రామిరెడ్డి, డాక్టర్ ఎ శరత్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రావీణ్య, జాయింట్ కలెక్టర్ బి శ్రీనివాస్, మిషన్ భగీరథ ఈఎస్‌సీ సురేందర్, సీఈ జగన్మోహన్ రెడ్డి, ఎస్‌ఈ అమరేంద్ర పాల్గొన్నారు.

దళితులను ఏకం చేస్తాం

● బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె లక్ష్మణ్

వేములవాడ, జనవరి 6: రాష్ట్రంలోని దళితులందరినీ ఏకం చేస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె లక్ష్మణ్ అన్నారు. వేములవాడలో శనివారం జరిగిన దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళితులపై జరుగుతున్న దాడులను, అణచివేత ధోరణిని ప్రశ్నించేందుకు దళిత అదాలత్‌లు నిర్వహిస్తామని తెలిపారు. అధికారంలోకి రాగానే కేసీఆర్ దళితులకు ఇచ్చిన హామీని విస్మరించి తానే ముఖ్యమం త్రి పీఠంపై కూర్చుని వారికి అన్యాయం చేశారన్నారు. ఉపముఖ్యమంత్రిగా ఉన్న దళితుడైన డాక్టర్ రాజయ్యను అర్ధరాత్రి పూట ఒక్క కలం పోటుతో అకారణంగా పదవి నుండి తొలగించి దళితులను అవమానించారని విమర్శించారు. అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు గడుస్తున్నా దళితులకు మూడెకరాల భూమి కేటాయించలేదని అన్నారు. మూడున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో దళితులపై దాడులు, అణచివేత తీవ్రమైందన్నారు. ఇసుక మాఫియా ఆగడాలను ప్రశ్నించిన నేరెళ్ల దళితులను చిత్రహింసలకు గురిచేసి జైలుపాలు చేశారని విమర్శించారు. రాష్ట్రంలో దళితులందరినీ ఏకం చేయాల్సిన బాధ్యత దళిత మోర్చాపై ఉందని అన్నారు. సమావేశంలో దళిత మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి డా.చీ.న. రాము, రాష్ట్ర అధ్యక్షుడు వేముల అశోక్, ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆది శ్రీనివాస్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు కుమ్మరి శంకర్ పాల్గొన్నారు.

ఇసుక తుఫాన్

ఇసుక రీచ్‌లన్నీ ముఖ్యమంత్రి బంధువులవే

● టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్



కరీంనగర్ అర్బన్, జనవరి 6: ఉమ్మడి జిల్లాలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌లన్నీ సీఎం కేసీఆర్ కుటుంబ సభ్యులు, బంధువులవేనని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ఆయన కరీంనగర్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇసుక అక్రమ దందాలో ముఖ్యమంత్రి బంధువులున్న కారణంగానే దాడులు జరుగుతున్నా స్పందించడంలేదన్నారు. ఇసుక అక్రమ రవాణాలేదని చెబుతున్న టీఆర్ఎస్ నాయకులు... ఆంధ్రజ్యోతిలో ఇసుక దందాపై వరుసకథనాలు వచ్చిన తరువాత సిరిసిల్ల కలెక్టర్ 30 లారీలను సీజ్ చేశారని, ఈ ఘటనలతోనైనా ఇసుక అక్రమదందా సాగుతున్నట్లు ఒప్పుకుంటారా? అని ప్రశ్నించారు. నిజామాబాద్ ఘటనలో మృతుడు వీఆర్ఏ కాదని కేటీఆర్ మాట్లాడడం సిగ్గుచేటన్నారు. మంత్రి హరీష్‌రావు ఒత్తిడితోనే ఇసుకరీచ్‌లలో నీరు వస్తే దందా సాగదనే నెపంతో వరదకాలువకు నీటిని నిలిపివేశారని అన్నారు. ఉమ్మడి జిల్లాలో ఇసుక అక్రమ రవాణాపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. సమావేశంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కర్ర రాజశేఖర్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ ఆకుల ప్రకాశ్, మాజీ మేయర్ డి శంకర్, కార్పొరేటర్ అజిత్‌రావు, నాయకులు మేడిపల్లి సత్యం, వీరారెడ్డి, పొన్నం సత్యనారాయణ, కటకం వెంకటరమణ పాల్గొన్నారు.

అధికారికంగా ఇసుక స్మగ్లింగ్ జరుగుతోంది

● డీసీసీ అధ్యక్షుడు మృత్యుంజయం



సిరిసిల్ల, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): గోదావరి, మానేరు నదుల నుంచి ప్రభుత్వమే అధికారికంగా ఇసుక స్మగ్లింగ్‌ను ప్రోత్సహిస్తోందని డీసీసీ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం అన్నారు. శనివారం సిరిసిల్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని గోదావరి నది, మానేరు వాగు నుంచి ఆక్రమ ఇసుక రవాణా వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని, సహాజ వనరుల దోపిడీ జరుగుతోందని అన్నారు .సిరిసిల్ల ప్రాంతానికి స్థానిక అవసరాలకు ఉచితంగా ఇసుకను ఇవ్వాలని, ఇందుకోసం ఈ నెల 9న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తామని అన్నారు. వేములవాడ రాజన్నకే శఠగోపం పెట్టారని సంవత్సరానికి వంద కోట్లు ఇస్తామని చెప్పి 50 కోట్లు మాత్రమే ఇచ్చారని అన్నారు. సమావేశంలో సెస్ మాజీ చైర్మన్ నాగుల సత్యనారాయణ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు అకునూరి బాలరాజు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్ర నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యపు నీడలో
శివకేశవాలయం

» పట్టించుకునే వారు లేక శిథిలావస్థకు
» ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలంటున్న భక్తులు


శివలింగం


కేశవులు

చొప్పదండి, జనవరి 6: దక్షిణ భారత దేశంలో అరుదైన ఆలయంగా చొప్పదండి శివకేశవ ఆలయానికి గుర్తింపు ఉంది. శివుడు, కేశవుడు ఎదురెదురుగా ఉన్న ఆలయాలు దేశంలో అతి తక్కువ సంఖ్యలో ఉంటాయి. చొప్పదండిలో 1,150 ఏళ్ల క్రితం చాళుక్యుల కాలంలో నిర్మించిన ఈ ఆలయంలో శివుడు, కేశవుడు ఎదురె దురుగా ఉండి పూజలందుకుంటున్నారు. చాళుక్యుల రాజైన రెండో తైలపుని కాలానికి చెందిన దుగ్గిరాముడు అనే అధికారి తన కూతురు అచచ్చె(అచవ్వ) పేరిట ఈ ఆలయాన్ని క్రీ.శ. 1008లో నిర్మించినట్లు మెలకుంట సమీపంలో లభ్యమైన ఒక శాసనంలో ఉంది. విశాలమైన ప్రాకారాల మధ్య పెద్ద శిలలతో తూర్పు వైపు ముఖం తో ఈ ఆలయం ఉంది. కుట్టు ప్రాకారం రాతితో నిర్మించి మధ్యలో సొరంగమార్గం ఉండడం ఈ ఆలయ ప్రత్యేకత దేవాలయానికి దక్షిణ దిశలో జనమేజయుని కాలంనాటి యజ్ఞగుండం ఉంది. ఇక్కడి శివలింగం ఇసుకతో చేసినది. ప్రతి సంవత్సరం ఫాల్గుణ శుద్ధ మాస పంచమి రోజు ఇక్కడ జాతర వైభవంగా జరుగుతుంది. ఇంత చరిత్ర ఉన్న ఆలయానికి ఇటు ప్రజల నుంచి గానీ, అటు ప్రభుత్వం నుంచిగానీ ఆదరణ, ప్రోత్సాహం లేదు. ప్రతి సంవత్సరం జాతరకు కొంత మేరకు ఆదాయం వస్తుంది. ఈ జాతరను స్థానిక వివేకానంద యూత్ క్లబ్‌తో పాటు అర్చక కమిటీ, రథోత్సవ కమిటీ, దీపోత్సవ కమిటీలు నిర్వహిస్తున్నాయి. భక్తుల విరాళాలు తప్ప ప్రభు త్వం నుంచి ఇప్పటి వరకు ఈ ఆలయ అభివృద్ధి కి నిధులు రాలేదు. ఈ ప్రాచీన ఆల యంలో గుప్త నిధులు ఉన్నాయనే అనుమానంతో అనేకసార్లు గుర్తు తెలియని వ్యక్తులు తవ్వకాలు జరిపారు. ఆలయం గురించి పట్టించుకునేవారు లేకపోవడంతో శిథిలావస్థలకు చేరుకుంటోంది.

ప్రభుత్వం నిధులు అందించాలి... జన...మ సత్యనారాయణ, ఆలయ పూజారి




ప్రాచీన కాలం నాటి ఈ ఆలయం అభివృద్ధికి ప్రభుత్వం నిధులు అందించాలి. కనీసం ఈ ఆలయం ధూపదీప నైవేధ్యానికి కూడా నోచుకోవడం లేదు. ప్రజా ప్రతి నిధులు పట్టించుకోవాల్సిన అవసరం ఉంది. పండుగల సందర్భంగానే ప్రజలు వచ్చిపోతుంటారు. ఆలయానికి ప్రహరీ నిర్మించాలి.

అభివృద్ధి చేయాలి...: పొన్నాల తిరుపతి, చొప్పదండి



వెయ్యేళ్ల కిందటి ఈ ప్రాచీన ఆలయాన్ని అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి. ఇంతవరకు ఏ ప్రభుత్వం కూడా ఆలయం అభివృద్ధికి నిధులు కేటాయించ లేదు. గుప్త నిధుల కోసం తవ్వకాలు జరప డంతో ఆలయం శిథిలావస్థలకు చేరుకుంది.

అరుదైన ఆలయాన్ని అభివృద్ధి చేయాలి... బొద్దుల వెంకటేశం, క్లబ్ అధ్యక్షుడు



దక్షిణ భారత దేశంలోనే శివుడు, కేశవుడు ఎదురెదురుగా ఉన్న ఆలయాలు లేవు. చొప్పదండి శివకేశవ ఆలయంలో మాత్రం ఎదురెదురుగా ఉన్నారు. ఇలాంటి ప్రాచీన ఆలయాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజల భాగస్వామ్యంతో యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఆలయాన్ని నిర్వహిస్తున్నాం.


చొప్పదండిలోని శివకేశవాలయం




మొదటి బహుమతి 5వేలు ఇందూకు, రెండవ బహుమతి 3 వేలు జోడు పద్మకు, తృతీయ బహుమతి 2 వేలు బొమ్మదేవి తారకు అందజేస్తున్న టీటీఆర్ ఫౌండేషన్ బాధ్యులు తానిపర్తి తిరుపతిరావు

ముగ్గుల పోటీకి విశేష స్పందన

పెద్దపల్లి కల్చరల్, జనవరి 6: ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్‌లో నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది. "ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వర్యంలో టాటా జెమినీ టీ ముత్యాల ముగ్గు ల పోటీలు... టేస్ట్ పార్టనర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్ సెల్, హెల్త్ పార్టనర్ అమృత బిందు"తో పాటు స్థానిక స్పాన్సర్ టీటీఆర్ ఫౌండేషన్-పెద్దపల్లి, వ్యవస్థాపకులు తానిపర్తి తిరుపతిరావు సహకారంతో ఈ పోటీలను నిర్వహించారు. ఈ పోటీకి జిల్లా నలుమూలల నుంచి 88 మంది మహిళలు, యువతులు తరలి ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం లో ముఖ్య అతిథి తానిపర్తి తిరుపతిరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం సాంస్కృతిక, సంప్రదాయాలకు పెట్టింది పేరని, బతుకమ్మ, బోనాలతో పాటు ముగ్గులకు ఇక్కడి మహిళలు అధికప్రాధాన్యం ఇస్తారన్నారు. ముగ్గులు వేయడాన్ని మరింత ప్రోత్సహించేందుకు ప్రతి ఏటా ఏబీఎన్- ఆంధ్రజ్యోతి ఈ ముగ్గుల పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. తమ ఫౌండేషన్ ద్వారా మహిళలకు ఉపాధి కల్పించేందుకు కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటి వరకు వెయ్యి మందికి శిక్షణ ఇచ్చామన్నారు. అలాగే యువతకు కూడా వివిధ రంగాల్లో శిక్షణ ఇప్పించేం దుకు ప్రయత్ని స్తామన్నారు.

ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు జానకీదేవి, ఇందిర, వాసంతి, సామాజిక కార్యకర్త రజిత వ్యవహరించారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతిని గోదావరిఖనికి చెందిన సీపెల్లి ఇందూ గెలుచుకోగా 5 వేల నగదు, ద్వితీయ బహుమతిని గోదావరి ఖనికి చెందిన జె పద్మ గెలుచుకోగా 3 వేల నగదు, తృతీయ బహుమతిని కాల్వశ్రీరాంపూర్ మండలం కూనారం గ్రామానికి చెందిన బి తార గెలు చుకోగా 2 వేల నగదును అందజే శారు. బెస్ట్ కన్సోలేషన్ కింద దుర్గం రేణుక (గోదావరిఖని), ఇ.రజిత (పెద్దపల్లి), ఎ.కృష్ణ వేణి (యైటింం క్లయిన్‌కాలనీ), ఎం గీత (పెద్ద పల్లి); పి.శైలజ (కొత్తపల్లి), డి.నం దిని (బసంత్‌నగర్), ఎ.సరిత (పెద్దపల్లి); పి.దివ్య (గోదావరిఖని); ఎన్.సు మలత (పెద్దపల్లి), ఆర్. అఖిల (పెద్దపల్లి); కె.మౌనిక (పెద్దపల్లి), కె.లావణ్య (పెద్దపల్లి), ఎస్.స్వాతి (పెద్దపల్లి), జి.అనూష (కూనారం), పి.సునిత (పెద్దపల్లి), కె.స్నేహ (రంగంపల్లి); సునిత (పెద్దపల్లి), కె. పద్మ (పెద్దపల్లి), జి.ప్రత్యూష (అందుగుల పల్లి), ఎస్.సుజాత (హుస్నాబాద్)కు బహుమ తులను అందజేశారు. వీరితో పాటు పోటీల్లో పాల్గొన్న వారందరకీ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నార్ల నాగభూషణం, ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ బుర్ర సంపత్‌కుమార్ గౌడ్, ఏబీఎన్ స్టాఫ్‌రిపోర్టర్ బి అంజయ్య, రిపోర్టర్ పి.సమ్మయ్య, స్టాఫ్ ఫొటోగ్రాఫర్ బి. రంజిత్ కుమార్, వీడియో జర్నలిస్టు కుమార్ యాదవ్, స్థానిక ఆర్‌సీ విలేకరులు బుర్ర తిరుపతి, చింత కింది చంద్రమౌళి, గద్దల వేణు కుమార్, ఎస్ సుగుణాకర్, ఎస్.చంద్రమౌళి, కె.శంకర్, కె. చంద్రమౌళి, ఆర్.మృత్యుంజయం, ఎం.క్రిష్ణమూర్తి, ఆర్యవైశ్య సంఘం కోశాధికారి ఒజ్జల సదానందం, కార్యదర్శి మంచాల లక్ష్మణమూర్తి, కె వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.


ముగ్గు వేస్తున్న మహిళ

జిల్లా పేరు నిలబెడతా..
ఇందూ, గోదావరిఖని, ప్రథమ బహుమతి



ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతి పొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉంది. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి జిల్లాకు పేరు తీసుకు వస్తా. ఆంధ్రజ్యోతి ముత్యాలముగ్గుల పోటీలో పాల్గొని మొదటి స్థానంలో నిలవడం మరిచిపోలేని అనుభూతినిచ్చింది.

ముగ్గులంటే ప్రాణం..
- జె పద్మ, గోదావరిఖని, ద్వితీయ బహుమతి



ముగ్గులంటే నాకు మహా ప్రాణం. ఎక్కడ ముగ్గుల పోటీలు నిర్వహించినా అక్కడికి వెళ్లి పాల్గొంటాను. బహుమతులు వచ్చినా, రాకున్నా బాధేమి ఉండదు. ఈసారి రెండో బహుమతి రావడం సంతోషం. ప్రతి ఏటా ముగ్గుల పోటీలను నిర్వహించి మహిళలను ప్రోత్సహిస్తున్న ఏబీఎన్ ఆంధ్రజ్యోతికి ప్రత్యేక కృతజ్ఞతలు.

ఆనందంగా ఉంది..
- బి తార, కూనారం, తృతీయ బహుమతి



ముగ్గులు వేయడం అంటే ఎంతో ఇష్టం. సంక్రాంతి పండుగ వచ్చిందంటే.. తెల్లవారే లేచి అమ్మతో కలిసి ముగ్గులు వేసేదాన్ని. అదే నాకు అభిరుచిగా మారింది. జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతిని గెలుచుకుని రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడమే లక్ష్యంగా పెట్టుకున్నాను. తృతీయ బహుమతిని గెలుచుకోవడం చాలా ఆనందంగా ఉంది.




ముగ్గులను తిలకించడానికి వచ్చిన సెల్‌ఫోన్‌లో రంగవల్లులను బంధిస్తున్న యువతులు


రెండో బహుమతి పొందిన ముగ్గుతో జోడు పద్మ


మూడో బహుమతి పొందిన ముగ్గుతో బొమ్మదేవి తార


నృత్యాలు చేస్తున్న పోటీల్లో పాల్గొన్న యువతులు, మహిళలు


పెద్దపల్లి వైశ్యభవన్‌లో ముత్యాల ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు, యువతులు

అవనిపై హరివిల్లు

ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ముత్యాల ముగ్గుల పోటీ నిర్వహించారు. కార్యక్రమానికి 88 మంది యువతులు, మహిళలు హాజరై పోటీల్లో పాల్గొన్నారు. "ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలకు టాటా జెమినీ టీ, టేస్ట్ పార్టనర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్ సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు స్పాన్సరర్స్‌గా వ్యవహరించారు.


ముత్యాల ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలతో ముఖ్యఅతిథులు




ముగ్గులను చూస్తున్న మహిళలు, పరిశీలిస్తున్న తానిపర్తి తిరుపతిరావు ఆంధ్రజ్యోతి దినపత్రిక, ఏబీఎన్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్ బుర్ర సంపత్‌కుమార్ గౌడ్, అంజన్న, న్యాయనిర్ణేతలు

విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

నమూనా ప్రశ్నలు

1. ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఉపయోగించాల్సిన పద్ధతులు, సాధనాలు, విషయ పరిజ్ఞానాన్ని తెలియజేస్తూ అది విద్యార్థుల్లో ఎలా నిర్దిష్ట లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడతాయో సూచించే పథకమే పాఠ్యపథకం...అని నిర్వచించింది?
1) ఎల్.బి.స్టాండ్ 2) బోసింగ్
3) బైనింగ్ అండ్ బైనింగ్ 4) స్టీవెన్‌సన్
సమాధానం: 2
వివరణ: ఒక పీరియడ్‌లో బోధించాలని నిర్ణయించిన దాన్ని పీరియడ్ పథకం లేదా పాఠ్య పథకమని అంటారు. ఇది ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధించాల్సిన విధానాన్ని తెలిపే ప్రక్రియ. ఇది ఉపాధ్యాయుని కార్యక్రమాలు, పాఠ్యాంశంపై ఉన్న అవగాహన తదితర అంశాలను తెలియజేస్తుంది. ఆవశ్యకత, లక్షణాలు తదితరాల ఆధారంగా పీరియడ్ పథకం లేదా పాఠ్యపథకానికి విద్యారంగ నిపుణులు వివిధ రకాలుగా నిర్వచించారు.

2. 'భారతదేశం-నదీ వ్యవస్థ'కు సంబంధించి బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు... విద్యార్థులతో భారతదేశ మ్యాప్‌లో నదులను గుర్తించడాన్ని అభ్యసింపజేస్తున్నాడు. ఇది పీరియడ్ ప్రణాళికలోని ఎన్నో బోధన సోపానం?
1) 1 2) 2 3) 3 4) 4
సమాధానం: 4
వివరణ: సాంఘికశాస్త్ర బోధనకు సంబంధించి పీరియడ్ ప్రణాళికలో నాలుగు బోధన సోపానాలున్నాయి. అవి...1.ఉపోద్ఘాతం(పలకరింపు, మైండ్ మ్యాపింగ్/పునశ్చరణ ప్రశ్నలు;పాఠ్యాంశ ప్రకటన); 2.పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు, భావనలను గుర్తించడం(గుర్తించడం, అవగాహన కలిగించడం, భావనల అవగాహన-చర్చ); 3.భావనల అవగాహన-చర్చ(మాట్లాడించడం, ప్రశ్నించడం, భావనలపై అవగాహన ప్రశ్నలు); 4.నైపుణ్యాల అభ్యసన(సమాచార నైపుణ్యాలు, పట నైపుణ్యాలు). దీనివల్ల పిల్లల్లో సమాచార నైపుణ్యాలపై సేకరణ, నమోదు, విశ్లేషణ, నిర్ధారణకు రావడం తదితర లక్షణాలు పెంపొందుతాయి.

3. మానవులను సామాజిక సమూహాలుగా ఐక్యపరిచే పవిత్ర విశ్వాసాలు, ఆచారాల వ్యవస్థే మతం...అని అన్నది?
1) డర్కీహామ్ 2) జోసెఫ్ డి.నోవక్
3) పటేల్ కమిటీ 4) జాన్‌డ్యూయీ
సమాధానం: 1
వివరణ: శారీరక లక్షణాలు, తెలివితేటలు, వారసత్వ ప్రభావాలు తదితర అంశాలను భౌతికాంశాలుగా; మతం, కులం, సంస్కృతి, ఆర్థిక పరిస్థితులు, రాజకీయ పరిస్థితులు, సామాజిక వర్గాలు తదితర అంశాలను సాంఘిక అంశాలుగా చెప్పొచ్చు. ప్రస్తుతం సమాజ వికాసంలో సాంఘికాంశాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఈ క్రమంలో పాఠ్యప్రణాళిక, విద్యా లక్ష్యాలు, బోధన పద్ధతులు తదితరాలను సాంఘికాంశాలు శాసిస్తున్నాయి. ప్రస్తుతం సాంఘికశాస్త్ర అవగాహనకు వివిధ అంశాలు తోడ్పడుతున్నాయి. అవి...మతం, కులం, సామాజిక వర్గం, విజ్ఞానశాస్త్రం, రాజకీయ పరిస్థితులు, ఆర్థిక పరిస్థితులు. వీటిలో మతానికి డర్కీహామ్ ఆలోచనాత్మక నిర్వచనం ఇచ్చాడు.

4. 'పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు' అని చెప్పినవారు?
1) జాన్ వి.హైఖేలిన్ 2) సెకండరీ విద్యా కమిషన్
3) జాన్‌రస్కిన్ 4) జేమ్స్ హెమ్మింగ్స్
సమాధానం: 3
వివరణ: సమాజంలో ఒక సభ్యుడిగా మనిషి సమపార్జించుకున్న విజ్ఞానం, విశ్వాసం, కళ, నీతి సూత్రాలు, న్యాయం, ఆచారాలు, ఇతర సామర్థ్యాలు, అలవాట్లను మొత్తంగా కలిపి సంస్కృతిగా చెప్పొచ్చు. సాంఘికశాస్త్ర అవగాహనలో వివిధ సాంస్కృతిక అంశాలు, పాత్ర పోషిస్తాయి. ఈ క్రమంలోనే పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు అని ప్రముఖ బ్రిటిష్ సామాజికవేత్త జాన్ రస్కిన్(1819-1900) పేర్కొన్నాడు.

5. సామూహిక కృత్యమైన 'క్విజ్' ద్వారా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో పెంపొందించే అంశాలు?
1) విషయ పరిపుష్టి 2) పఠనాసక్తి
3) నైపుణ్యాభివృద్ధి 4) పైవన్నీ
సమాధానం: 4
వివరణ: సాంఘికశాస్త్రాలకు సమాజమే ఒక ప్రయోగశాల కాబట్టి పిల్లలు సమాజంలోని కుటుంబం, సామాజిక సంస్థలు, పాఠశాల ఉపాధ్యాయుడు, సమ వయస్సు బృందాలు, సహ విద్యార్థులు తదితరాల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకుంటారు. అయితే ఆ విధంగా నేర్చుకునేందుకు ఉపాధ్యాయుడు అనువైన వాతావరణాన్ని ఏర్పరచాలి. క్విజ్; ఆల్బమ్/స్క్రాప్‌బుక్ తయారీ; స్టాంపులు, నాణేల సేకరణ; సాంఘికశాస్త్ర మేళాల నిర్వహణ; సామాజిక సేవా కార్యక్రమాలు; సాంఘికశాస్త్ర క్లబ్బులు తదితరాలను నిర్వహించాలి. ఈ

ఎస్‌జిటి సోషల్ మెథడ్స్

కార్యక్రమాల నిర్వహణలో ఉపాధ్యాయుడు బోధకుడి పాత్ర నుంచి సహకారి, సహ అభ్యాసకుడి పాత్రను పోషించాల్సి ఉంటుంది. సామూహిక కృత్యాల్లో క్విజ్ కీలకమైనది. దీనివల్ల విద్యార్థుల్లో విషయ పరిపుష్టి, పఠనాసక్తి, నైపుణ్యాభివృద్ధితో పాటు బృందాల మధ్య పోటీతత్వం పెంపొందించవచ్చు. విద్యార్థుల్లో దాగియున్న అంతర్గత శక్తి సామర్థ్యాలను వెలికితీయొచ్చు. అదే విధంగా అభ్యసనలో యాంత్రికతను దూరం చేయొచ్చు.

6. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు ఇటీవల ఆంధ్రజ్యోతి పత్రికలో సింగరేణి బొగ్గు గనులకు సంబంధించి ప్రచురితమైన ఓ చిత్రాన్ని విద్యార్థులకు చూపిస్తూ...దానిపై ప్రశ్నలు అడిగాడు. విషయాధారిత ఉపగమంలో ఈ ప్రశ్నలు ఏ రకానికి సంబంధించినవి?
1) అనుమతి ప్రశ్నలు 2) వ్యాఖ్యాన ప్రశ్నలు
3) బదిలీ ప్రశ్నలు 4) పరికల్పన గురించి ప్రశ్నలు
సమాధానం: 1
వివరణ: విచారణాధారిత ఉపగమంలో ఉపాధ్యాయుడు కేవలం సౌకర్యకర్తగా ఉంటూ, విద్యార్థిలో రేకెత్తిన భావ సంచయనాన్ని, క్రమబద్ధ క్షేత్ర నియమాలతో అనుసంధానం తదితరాల ద్వారా సక్రమ అభ్యసన జరిగేందుకు కృషిచేస్తాడు. ప్రశ్నలు సొంత పరిశోధనకు గుండెకాయలాంటివి. ప్రశ్నలు సంప్రదాయ తరగతిలో ఒక భాగం. ప్రశ్నాపద్ధతులు విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుదలకు ఉపయోగకరంగా ఉండాలి. విషయాధారిత ఉపగమంలో నాలుగు రకాల ప్రశ్నలను పేర్కొన్నారు. అవి... 1. అనుమతి ప్రశ్నలు; 2. వ్యాఖ్యాన ప్రశ్నలు; 3. బదిలీ ప్రశ్నలు; 4. పరికల్పన గురించి ప్రశ్నలు. అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా అనుమతి ప్రశ్నలుంటాయి. ఈ రకం ప్రశ్నల ద్వారా విద్యార్థులు తక్షణమే జ్ఞానార్జన చేస్తారు.

7. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై ఆధారపడిన సాంఘిక జట్టుపనిలోని విధానం?
1) నివారణ పద్ధతి(Remidial Model)
2. అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి(Reciprocal or Mediatory Model)
3. అభివృద్ధి పద్ధతి(Development Model)
4. సాంఘిక లక్ష్య పద్ధతి(Social Goal Model)
సమాధానం: 3
వివరణ: వ్యక్తి సొంతంగా నిర్వహించిన సామాజిక పనికంటే సామూహికంగా లేదా జట్టుగా చేసిన పని ఫలితం ఎక్కువగా ఉంటుంది. జట్టుపని వల్ల నైపుణ్యాలు ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి. సాంఘిక జట్టుపనిలో నాలుగు విధానాలున్నాయి. అవి.. 1) నివారణ పద్ధతి 2) అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి 3) అభివృద్ధి పద్ధతి 4) సాంఘిక లక్ష్య పద్ధతి. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై అభివృద్ధి పద్ధతి ఆధారపడి ఉంటుంది. ఇది బృంద వైశిష్ట్యాలు, సంపర్క సూత్రంపై నిర్దిష్టత కలిగి ఉంటుంది. బృందాలు పూర్తి స్వేచ్ఛ కలిగి, ఏకచ్ఛత్రాధిపత్యం కలిగి ఉంటాయి. బృందాల్లోనివారు ఆయా సంఘాల్లోని భావాలకు అనుగుణంగా ప్రవర్తిస్తారు. లక్ష్యాల సాధనకు అభివృద్ధి పథంలో పయనిస్తారు.

8. భారతదేశ జీవ నదులు అనే పాఠ్యాంశ బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు ఓ వీడియో ఆధారంగా బోధిస్తున్నాడు. ఇది సాంఘిక శాస్త్ర బోధనావనరుల్లో ఏ రకమైన వనరు?
1) భౌతిక వనరు 2) లిఖిత/అలిఖిత వనరు
3) ద్వితీయ వనరు 4) ఏదీకాదు
సమాధానం: 2
వివరణ: సాంఘికశాస్త్ర బోధన వనరులను ప్రధానంగా రెండు రకాలు విభజించొచ్చు. అవి... 1. ప్రాథమిక వనరులు(Primary Sources), 2. ద్వితీయ వనరులు(Secondary Sources). ప్రాథమిక వనరుల్లో భౌతిక వనరులు, లిఖిత/అలిఖిత వనరులు ఉంటాయి. కట్టడాలు, దేవాలయాలు, మ్యూజియాలు, కళాకృతులు, పాత్రలు తదితరాలు భౌతిక వనరుల కిందకు వస్తాయి. డైరీలు, ఉపన్యాసాలు, మౌఖిక చరిత్రలు, ఆడియో, వీడియో రికార్డింగ్, జనాభా రికార్డులు, చాయాచిత్రాలు, పోస్టర్లు తదితరాలను లిఖిత/అలిఖిత వనరులుగా చెప్పొచ్చు.

9. భారతదేశాన్ని సందర్శించిన మొదటి విదేశీ యాత్రికుడు మెగస్తనీస్ కాగా, మనదేశాన్ని సందర్శించిన తొలి చైనా యాత్రికుడు ఎవరు?
1) ఫాహియాన్ 2) హుయాన్‌త్సాంగ్
3) అల్‌బరూని 4) మార్కోపోలో
సమాధానం: 1
వివరణ: బౌద్ధమత గ్రంథాల్లో నిక్షిప్తమైయున్న భారతీయ సంప్రదాయాల గురించి తెలుసుకునేందుకు, వాస్తవ నిరూపణల కోసం ఫాహియాన్ క్రీ.శ.399లో గుప్తుల కాలంలో దేశంలో పర్యటించాడు. భారత్‌లోని తన అనుభవాలను, భారతీయ తత్వశాస్త్ర గొప్పతనాన్ని తన 'ప్రయాణ దర్శిని'లో రాశాడు. రెండో చంద్రగుప్త మౌర్యుని కాలంలో న్యాయం, ప్రజలపై రాజుల బాధ్యతలు తదితర అంశాలను క్షుణ్నంగా వివరించాడు. ఫాహియాన్ 'ప్రయాణ దర్శిని'ని బౌద్ధమత ఇతిహాసంగా కూడా చెప్పొచ్చు.

10. రాష్ట్రంలో 2012-17 మధ్యకాలంలో పప్పు ధాన్యాల ఉత్పత్తి గురించి బోధించేందుకు ఉపాధ్యాయుడికి అనువుగా ఉండే గ్రాఫ్‌లు?
1) లైన్ గ్రాఫ్‌లు 2) బార్ గ్రాఫ్‌లు
3) సర్కిల్ గ్రాఫ్‌లు 4) చిత్రాల గ్రాఫ్‌లు
సమాధానం: 2
వివరణ: గణాంక పట్టికల వివరాలను విద్యార్థులకు వివరించడానికి గీతలు లేదా చుక్కల ద్వారా చూపే రేఖాచిత్రాలను గ్రాఫులంటారు. గ్రాఫుల్లో లైన్ గ్రాఫ్‌లు, బార్ గ్రాఫ్‌లు, సర్కిల్ గ్రాఫ్‌లు, చిత్రాల గ్రాఫ్‌లు, ప్లానెల్ గ్రాఫ్‌లు ఉంటాయి. నిలువుగా లేదా అడ్డంగా పొడవైన స్తంభంలాంటి గీతల ద్వారా ఒక అంశంలో క్రమానుగత అభివృద్ధి లేదా మార్పులను బార్‌గ్రాఫ్‌ల ద్వారా చూపించవచ్చు.

11. విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?
1) రోజర్ శాంక్, అతని శిష్యబృందం
2) జాన్‌డ్యూయీ, అగస్టస్
3) యశ్‌పాల్ కమిటీ
4) సెకండరీ విద్యా కమిషన్
సమాధానం: 1
వివరణ: గత సమస్యల సాధన అనుభవం ద్వారా కొత్త సమస్యలను సాధించడం విషయాధారిత వాదం. ఇది కేవలం కంప్యూటర్ ఆధారిత సమస్యల సాధనకే కాకుండా, నిత్యజీవితంలో మనిషికి ఎదురయ్యే అన్ని రకాల సాధనకు ఉపయోగపడుతుంది. వ్యక్తిగతంగా గతంలో పొందిన అనుభవాల ఆధారంగా విషయాధారిత వాదం కొత్త సమస్యలను పరిష్కరిస్తుంది. ఈ వాదాన్ని 1980లో రోజర్‌శాంక్, ఆయన శిష్యబృందం ప్రతిపాదించారు.

- అశోకరాణి వడ్లమూరి, ప్రభుత్వ ఉపాధ్యాయిని.



సామాజిక, ఆర్థిక అభివృద్ధితో ప్రజల అలవాట్లు, ప్రాధాన్యాలు మారడం సహజం. ఆరోగ్యంపై శ్రద్ధ ఫలితంగా శుచికరమైన ఆహారం, పానీయాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. అందువల్లనే మనందరం కలబందగా పిలిచే 'అలోవేరా' ఆరోగ్య, సౌందర్య పరిరక్షణ, ఇతర ఉత్పత్తులకు డిమాండ్ క్రమేణా పెరుగుతోంది. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందుబాటులో ఉంటే అవసరమైతే అధిక ధరలు చెల్లించి అయినా ఉపయోగించడానికి నేటి వినియోగదారులు వెనుకాడటం లేదు.

కలబంద ప్రయోజనాలు

శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపుతుంది, రోగనిరోధకశక్తిని వృద్ధి పరుస్తుంది. ఆల్కలైజింగ్ ప్రభావం వల్ల జీర్ణవ్యవస్థ వృద్ధి చెందుతుంది. అజీర్తి సమస్యను నివారిస్తుంది. మధుమేహాన్ని నియంత్రిస్తుంది. వడదెబ్బ, కాలిన గాయాలు పొడిచర్మం వల్ల సమస్యలను నివారిస్తుంది. నోటి సంబంధ వ్యాధులను నివారిస్తుంది. చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. పోషక విలువలను పెంచుతుంది. యాంటీ ఇన్‌ఫ్లమేటరీగా పనిచేస్తుంది. శరీర వృద్ధికి తోడ్పడుతుంది. అవసరమైన విటమిన్లను శరీరానికి అందిస్తుంది. క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుంది. కాలేయాన్ని సమర్థంగా పనిచేయిస్తుంది.

అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో అలోవేరా డ్రింక్‌ను ప్రతిరోజూ తీసుకుని ఆరోగ్యాన్ని వృద్ధి చేసుకోవచ్చు.

అలోవేరా డ్రింక్

రెడీ టు డ్రింక్ / సర్వ్ జ్యూస్

స్వయం ఉపాధి

సింథటిక్ శీతల పానీయాల్లో అధికశాతం పెస్టిసైడ్స్ ఉంటున్నాయని, అవి ఆరోగ్యానికి హానికరంగా మారుతున్నాయని అనేక స్వచ్ఛంద సేవా సంస్థలు ఆధారాలతో సహ నిరూపిస్తున్నాయి. దాంతో ప్రజల్లోనూ వాటిపై వ్యతిరేకత వస్తున్నది. అందువల్ల నాణ్యమైన ముడి పదార్థాలతో రుచికరమైన రెడీ టు డ్రింక్ / సర్వ్ కలబంద పానీయం మంచి ప్రత్యామ్నాయ శీతల పానీయం అవుతోంది.

తయారీ విధానం

నాణ్యమైన అలోవేరా జ్యూస్‌ను సేకరించాలి. ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం అనుసరించి దానిని రెడీ టు సర్వ్ అలోవేరా జ్యూస్‌గా తయారు చేయవచ్చు. ప్యూర్ కలబంద జ్యూస్‌తోపాటు మామిడి, స్ట్రాబెర్రీ, లీచీ, దానిమ్మ, ఇతర పండ్ల ఫ్లేవర్స్‌ను కూడా చేర్చవచ్చు. సహజ ఆహార రంగులు, ప్రిజర్వేటివ్స్‌లతో రుచికరమైన, ఆరోగ్యకరమైన అలోవేరా జ్యూస్ తయారుచేయవచ్చు. ఒకసారి తాగడానికి వీలుగా 250 మి.లీ. పరిమాణంలో బాటిలింగ్ చేయడంతోపాటు, ఇంట్లో ఫ్రిజ్‌లో ఉంచుకొని తాగడానికి వీలుగా ఒక లీటరు బాటిల్స్ కూడా ప్యాకింగ్ చేసి మార్కెట్‌కు పంపవచ్చు.

అవసరమైన యంత్రపరికరాలు

సుగర్ సిరప్ తయారీ యంత్రం, మిక్సింగ్ ట్యాంక్, పాశ్చరైజర్, బాటిలింగ్ యంత్రం, వర్కింగ్ టేబుల్స్, ఎస్ఎస్ పాత్రలు మొదలైనవి.

ముడి పదార్థాలు

ఫుడ్ గ్రేడ్, ఆర్గానిక్ అలోవేరా జ్యూస్ (ఫైబర్ లేకుండా, పల్ప్‌పై బర్ కూడిన), నేచురల్ ఫ్రూట్ ఫ్లేవర్స్ కలర్స్, ప్రిజర్వేటివ్స్, బాటిల్స్, లేబుల్స్, కార్టన్ బాక్సులు మొదలైనవి.

మార్కెట్ అవకాశాలు

నాణ్యమైన పద్ధతిలో తయారుచేసిన కలబంద జ్యూస్‌కు వినియోగదారుల ఆదరణ ఉంటుంది. పాన్‌షాపులు, కిరాణా, సూపర్ మార్కెట్ల ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంచడం అవసరం. ఆన్‌లైన్ విధానంలో కూడా మార్కెటింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. నాణ్యమైన నూతన ఆహార ఉత్పత్తుల తయారీ పరిశ్రమ పై ఆసక్తి ఉన్న యువతకు రెడీ టు డ్రింక్ / సర్వ్ అలోవేరా జ్యూస్ పరిశ్రమ మంచి స్వయంఉపాధి అవుతుంది.



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

పరిశ్రమ వ్యయం
ఉత్పత్తి సామర్థ్యం: వెయ్యి లీటర్లు / రోజుకు
పరిశ్రమ వ్యయం: రూ.35 లక్షలు

SSC CGL TIER-II *MODEL PAPER*

(నిన్నటి స్టడీ తరువాయి)

ENGLISH LANGUAGE AND COMPREHENSION

Directions (41-60): A sentence has been given in Active/Passive Voice. Out of the four alternatives suggested below, select the one which best expresses the same sentence in Passive/Active Voice.

41. India is evolving a new plan to control her population.
(A) A new plan is evolved by India to control her population.
(B) A new plan has been evolved by India to control her population.
(C) A new plan was being evolved to control her population by India.
(D) A new plan is being evolved by India to control her population.

42. We found the lock broken last night.
(A) The lock was found by us breaking last night.
(B) The lock was found broken last night.
(C) The lock was broken by us last night.
(D) The broken lock we found last night.

43. They should shoot the traitor dead.
(A) The traitor should be shot at by them.
(B) The traitor should be shot them.
(C) The traitor should be shot dead .
(D) The traitor is shot by them.

44. Who inaugurated the fair?
(A) The fair was inaugurated by whom?
(B) The fair is inaugurated by who ?
(C) By whom was the fair inaugurated?
(D) By who was the fair inaugurated?

45. When he left school, the textbooks were put aside by him and were never reopened.
(A) After he left school, he put aside his textbooks and they were never reopened
(B) He put aside his textbooks when he left school and never reopened them.
(C) He put aside his textbooks when he left school and were never reopened by him.
(D) He put aside his textbooks as he left school and never reopened.

46. A selfish person foists all his problems on unfortunate friend.
(A) All the problems are foisted by a person on his unfortunate friend.
(B) Foisted on his unfortunate friend the problems of a selfish person.
(C) All his problems are foisted unfortunate friend by a selfish.
(D) All the problems are foisted unfortunate friend by a selfish.

47. End the war now!
(A) Now must the war be ended.
(B) The war must be ended now.
(C) You must end the war now.
(D) Must the war be ended now.

48. I was constantly being asked for money.
(A) I was constantly asking for money.
(B) They constantly asked for money.
(C) I constantly asked them for money.
(D) They were constantly asking for money.

49. How much a month are you paid?
(A) How much a month do you pay.
(B) In a month how much do you pay.
(C) How much a month do they pay you.
(D) How much a month do you pay them.

50. Someone saw him stealing.
(A) He was seen stealing by someone.
(B) He was seen stealing.
(C) He was seen by one when he is stealing.
(D) He is seen by someone stealing

51. This unexpected news made me numb.
(A) I was made numb by the unexpected news.
(B) I am made numb by the unexpected news.
(C) I have made numb by the unexpected news.
(D) I had been made numb by the unexpected news.

52. The students are rehearsing the play.
(A) The play is being rehearsed by the students.
(B) The play was being rehearsed by the students.
(C) The play is rehearsed by the students.
(D)The play is been rehearsed by the students.

53. The agent had disclosed the secret before it was evening.
(A) The secret was disclosed by the agent before it was evening.
(B) The secret had disclosed by the agent before it had been evening.
(C) The secret had been disclosed by the agent before it was evening.
(D) The secret was disclosed by the agent before it had been evening.

54. Surely the lost child must have been found by now.
(A) Surely must have found the lost child by now.
(B) Surely some one must have found the lost child by now.
(C) Surely now must have found the lost child.
(D) Now must have found the lost child surely.

55. Why did he deprive you of the membership?
(A) Why you were deprived of the membership
(B) Why were you deprived of his membership by him
(C) Why was he deprived of his membership
(D)Why were you deprived of the membership by him.

56. The news has been brought to us by him.
(A) He brought us the news.
(B) He has brought us the news.
(C) He was brought the news to us.
(D) We brought the news to him.

57. The people couldn't move me to the hospital and the doctor operated on me at home.
(A) I couldn't be moved to the hospital and was operated on at home.
(B) I couldn't be moved to the hospital and I had to be operated on at home.
(C) I couldn't be moved to the hospital and I was operated on at home by the doctor.
(D) I couldn't be moved to the hospital by the people and operated on at home.

58. Not a word was spoken by the criminal in self-defence.
(A) The criminal spoke not a word in self-defence
(B) The criminal in self-defence spoke no word.
(C)The criminal did not speak a word in selfdefence.
(D)The criminal spoke in self-defence not a word.

59. They have made a film based on this novel.
(A) A film was based on this novel and made.
(B) A film have been made based on this novel. (C) A film, based on this novel, has been made.
(D) A film has been based and made on this novel.

60. They must keep their word.
(A) Word must kept.
(B) Word must be kept.
(C) Word must keep.
(D) Word must be kept by one.

Directions (61-85): It the following passage, some of the words have been left out. First read the passage over and try to understand what it

Cloze test 1

India and 25 other countries agreed to the Copenhagen Accord even as other developing countries accepted it as an irreversible decision later. The Accord came out of....(61).... bargaining lasting almost 20 hours among....(62)... .of governments of some of then most....(63)... countries of the world. At....(64)....of the day on Saturday, India....(65)....to have given ground on some....(66)....but blocked intrusion on other red lines. It had become....(67)....within the first week of the ....(68)....that the best even the four emerging and. . . . (69) . . . . economies of the developing world were going to do was to defend the....(70)...economic resource sharing regimes.

61. (A) difficult (B) hard
(C) easy (D) early
62. (A) rulers (B) kings
(C) heads (D) chiefs
63. (A) influential (B) corrupted
(C) useless (D) beautiful
64. (A) middle (B) evening
(C) night (D) end
65. (A) proved (B) appeared
(C) viewed (D) cleared
66. (A) materials (B) thoughts
(C) issues (D) discussions
67. (A) evident (B) ambiguous
(C) vague (D) indecisive
68. (A) accord (B) talks
(C) issues (D) thoughts
69. (A) economic (B) political
(C) powerful (D) praiseworthy
70. (A) expected (B) existing
(C) resultant (D) consequential

Cloze test 2

The inevitable effect of mechanical production is uniformity, and although uniformity may lead to monotony, it need not lack beauty. In fact, modern improvement in popular....(71)....is mainly the result of better design ....(72).... standardised, goods; and the average ....(73)....is buying better designed goods, because those goods are....(74)...., because the problem of taste has been . .. .(75). .. .for him. Good taste is not always....(76)....and most people manage to get,...(77)....without it. It is fortunate, therefore, that so many of the....(78)....of life are now chosen for us by....(79).... Even among luxuries, the margin for....(80)....taste is constantly being reduced.

71. (A) craft (B) technology
(C) ideas (D) taste
72. (A) on (B) of
(C) in (D) for
73. (A) shopper (B) client
(C) man (D) businessmen
74. (A) gaudy (B) accessible
(C) reliable (D) durable
75. (A) tackled (B) simplified
(C) resolved (D) solved
76. (A) genuine (B) laboured
(C) impulsive (D) inborn
77. (A) ahead (B) along
(C) through (D) around
78. (A) amenities (B) comforts
(C) luxuries (D) necessities
79 (A) connoisseurs (B) artists
(C) experts (D) scientists
80. (A) local (B) particular
(C) impersonal (D) personal

Cloze test 3

One of the major causes of the fai lure of...(81)....countries on the economic front istheir....(82)....to evolve a judicious mixture of....(83)....substitution and export promotion. Today, Bambia ....(84)....on imports after its independence 20 years ....(85)....

81. (A) advanced (B) advancing
(C) developed (D) developing
82. (A) handicap (B) disadvantage
(C) inability (D) incapacity
83. (A) import (B) export
(C)scientific (D) invention
84. (A) banked (B) traded
(C) carried (D) expected
85. (A) since (B) ago
(C) earlier (D) back

KEY						
		53. C	60. B	67. A	74. C	81. D
41. D	47. B	54. B	61. A	68. B	75. A	82. C
42. B	48. D	55. D	62. C	69. C	76. D	83. A
43. C	49. C	56. B	63. A	70. B	77. B	84. C
44. C	50. A	57. C	64. D	71. B	78. C	85. B
45. B	51. A	58. A	65. B	72. B	79. C	
46. A	52. A	59. C	66. C	73. A	80. D	

పై ప్రశ్నపత్రాన్ని 'నంద్యాల అకాడమి' నిపుణుల బృందం రూపొందించింది.

(మిగతా రేపటి స్టడీలో)

అడ్మిషన్స్

జెఎన్‌టియు అనంతపురం

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ(జెఎన్‌టియు) అనంతపురం 2017-18 సంవత్సరానికి పిహెచ్‌డి ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

- పిహెచ్‌డి, ఎంఫిల్, ఎంఎస్(రీసెర్చ్)

విభాగాలు: ఇంజనీరింగ్, సైన్సెస్, మేనేజ్‌మెంట్, హ్యూమానిటీస్
అర్హత: సంబంధిత సబ్జెక్టులో కనీసం 55 శాతం మార్కులతో పీజీ ఉత్తీర్ణత.
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా. యుజిసి/సిఎస్ఐఆర్/జెఆర్ఎఫ్/నెట్/స్లెట్/గేట్/జీప్యాట్/ఎంఫిల్ ఉన్నవారికి ప్రవేశ పరీక్ష నుంచి మినహాయింపు ఇస్తారు.
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 1
వెబ్‌సైట్: http://jntua.ac.in/

స్కాలర్‌షిప్స్

న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ & ట్రైనింగ్ స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

కల్చరల్ టాలెంట్ సెర్చ్ స్కాలర్‌షిప్ స్కీమ్-2018
స్కాలర్‌షిప్స్ సంఖ్య: 650
జనరల్ స్కాలర్‌షిప్స్: 375, ట్రెడిషనల్ ఆర్టిస్ట్ ఫ్యామిలీస్: 125, ట్రైబల్ కల్చర్/ ఎస్టీ స్టూడెంట్స్: 100, డిఫరెంట్లీ ఏబుల్డ్: 20, క్రియేటివ్ రైటింగ్/లిటరసీ ఆర్ట్స్: 30
స్కాలర్‌షిప్: సంవత్సరానికి రూ.3,600. ప్రత్యేక శిక్షణ ట్యూషన్ ఫీజుల కింద సంవత్సరానికి రూ.9,000 రీయింబర్స్ చేసుకోవచ్చు. **విభాగాలు:** మ్యూజిక్, డాన్స్, డ్రామా, పెయింటింగ్, స్కల్ప్చర్, క్రాఫ్ట్స్, లిటరరీ ఆర్ట్స్.
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్. **చివరి తేదీ:** 2018 జనవరి 31
ఉచిత దరఖాస్తు ఫారం, ఇతర వివరాలకు: CCRT Regional Centre, Opp CII, New Google Office, Madhapur to Kondapur Main Road, Madhapur, Hyderabad - 500084. **చిరునామా:** Centre For Cultural Resources And Training, Plot No. 15 A, Sector - 7, Dwarka, New Delhi - 110075
వెబ్‌సైట్: www.ccrtindia.gov.in

సంక్షిప్త సమాచారం

మంద కృష్ణమాదిగను విడుదల చేయాలని ఆర్డీఓకు వినతి

పెద్దపల్లి టౌన్, జనవరి 6: శాంతియుతంగా దీక్ష చేస్తున్న మంద కృష్ణ మాదిగను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ, ఆయనను విడుదల చేయాలని శనివారం స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు ఆర్డీఓకు వినతి పత్రం అందజేశారు. కుట్రపూరితంగా మంద కృష్ణమాదిగపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాండ్ర శ్రీనివాస్, కల్వల మల్లేష్, సిరిసిల్ల శంకర్, రామస్వామి, గాదర్ల రవి, కుక్క రవి, ఆషాడ రవి, పున్నూర్ మధు, సరేష్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దపల్లి టౌన్, జనవరి 6: జిల్లా బీసీ సంక్షేమ సంఘం 2018 క్యాలెండర్‌ను బీసీ జాతీయ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆర్ కృష్ణయ్య హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. శనివారం హైదరాబాద్‌లో జిల్లాకు చెందిన బీసీ సంఘం నాయకులు ఆర్ కృష్ణయ్యను కలుసుకొని ఆయన చేత క్యాలెండర్‌ను ఆవిష్కరింప చేయించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ యూత్ కోఆర్డినేటర్ ఆర్ అరుణ్‌బాబు, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ తంగళ్లపల్లి రాజ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు శ్రీధర్‌రావు, జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, పిట్టల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

స్కీం వర్కర్లు దేశ వ్యాప్త సమ్మెకు సిద్ధం కావాలి

పెద్దపల్లి టౌన్, జనవరి 6: కేంద్ర ప్రభుత్వ పథకాల్లో పనిచేస్తున్న స్కీం వర్కర్లు ఈ నెల 17న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ, సీఐటీయూ. ఐఎఫ్‌టీయూ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఉపాధిహామీ, ఐకేపీ, అంగన్‌వాడీ, ఆశ, కస్తూర్బా తదితర పథకాల్లో పని చేసే వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు బుర్ర తిరుపతి, కడారి సునీ ల్, జ్యోతి, వనజారాణి, రామకృష్ణ, పద్మ, సంధ్యారాణి, మల్లేశ్వరి, కృష్ణకుమారి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

టీఏవైఎస్ కార్యవర్గం

పెద్దపల్లి టౌన్, జనవరి 6: తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం 20వ వార్డు కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు రాష్ట్ర కార్యదర్శి కుక్క కనకరాజ్, ఉపాధ్యక్షుడు గద్దల వినయ్‌కుమార్, జిల్లా కన్వీనర్ నవేందర్‌లు తెలిపారు. అధ్యక్షుడిగా చంద్రగిరి ప్రదీప్, ఉపాధ్యక్షులుగా సోమిడి సాగర్, అవునూరి సాగర్, ప్రధాన కార్యదర్శిగా పుల్లూరి ప్రశాంత్, జాయింట్ సెక్రెటరీగా బొంకూరి ప్రశాంత్, మంథని సాయితేజ, కోశాధికారి కల్వల శంకర్, ఆర్గనైజర్ సెక్రెటరీగా చంద్రగిరి వంశీ, కుర్ర ప్రశాంత్, శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులుగా శ్రావణ్, అనిల్, వినిత్, సాయి, చందుల అరుణ్‌లను ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లు అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు బొంకూరి కైలాసం పేర్కొన్నారు.

విద్యార్థుల ఆకలి తీరుస్తున్న ట్రస్టులు

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని గత ఏడాది ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ప్రవేశాల సంఖ్య పెరిగింది. ఈ పథకాన్ని ఎప్పుడు అమలు చేస్తారా.. అని విద్యార్థులు ఎదురు చూస్తున్నారు. పల్లెల్లో నుంచి వచ్చే విద్యార్థులు టిఫిన్ బాక్సులు తెచ్చుకోకుండా కడుపులు మాడ్చుకుంటున్నారు. ఆ పరిస్థితిని గమనించిన పలువురు ప్రజాప్రతినిధులు వారి ట్రస్టుల ద్వారా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నారు. దీంతో ఆయా కళాశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెరిగింది.

జిల్లాలో సుల్తానాబాద్, పెద్దపల్లిలో బాలుర, బాలికలు, జూలపల్లి, ధర్మారం, గోదావరిఖనిలో బాలురు, బాలికలు, రామగుండం, కాల్వశ్రీరాంపూర్, ఓదెల, కమాన్‌పూర్, ముత్తారం, మంథనిలో బాలురు, బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వీటిలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 2,600 మంది, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 2,200 మంది ఉన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని 2015లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి ప్రకటించారు. ఆ విద్యా సంవత్సరం అంతా ఎదురుచూసినా మధ్యాహ్న భోజన పథకం అమలు కాలేదు. ఈ యేటి నుంచి ప్రారంభిస్తామని మళ్లీ ప్రకటించడంతో జిల్లాలోని కళాశాలల్లో గత సంవత్సరం కంటే అదనంగా 400 మంది ప్రవేశాలు పొందారు. ఒక్క పెద్దపల్లి జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగింది. కానీ ఇప్పటి వరకు ఆ పథకాన్ని అమలు చేయక పోవడంతో విద్యార్థులు, వారి తల్లితండ్రులు తీవ్ర నిరాశ, నిస్పృహలకు గురయ్యారు. బాలికలు టిఫిన్ బాక్సులు తెచ్చుకుంటుండగా, బాలురు తెచ్చుకోవడానికి ఇష్ట పడడం లేదు. ఆకలితో తరగతి గదిలో కూర్చునే విద్యార్థులకు పాఠాలు బోధపడడం లేదని, ఆకలిని తట్టుకోలేక పలువురు విద్యార్థులు కళాశాలలను వీడి ఇళ్లకు వెళ్లేవారు. ఈ నేపథ్యంలో అధికార పార్టీకి చెందిన మంథని ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అతని తల్లి పేరిట ఉన్న పుట్ట లింగమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో గల ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ఉచితంగా మధ్యాహ్న భోజనాన్ని పెట్టేందుకు ముందుకు వచ్చారు. నవంబర్ 8న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ ప్రారంభించారు. మంథనిలోని ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాలలతో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, కమాన్‌పూర్, ముత్తారం, మల్హర్, కాటారం, మహదేవ్‌పూర్ జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డిస్తున్నారు. దాదాపు రోజు 1,500 మందికి భోజనాలు ఉచితంగా పెడుతుండడం విశేషం. కాల్వశ్రీరాంపూర్ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్ దాతల సహాయంతో అక్కడి జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలుచేస్తున్నారు. ఈ కళాశాలలో 122 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. ఉచితంగా మధ్యాహ్న భోజనం పెడుతుండడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సంతోషిస్తున్నారు. అలాగే జూల పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న 270 మంది విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం ముగిసే వరకు మధ్యాహ్న భోజనం పెట్టేందుకు నేనున్నా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు రఘువీర్‌సింగ్ ముందుకు వచ్చారు. ఈ నెల 2న కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎమ్మెల్సీ తానిపర్తి భానుప్రసాదరావు ప్రారంభించారు. ఆయా కళాశాలల్లో సన్న బియ్యం, రెండు కూరలు, సాంబారుతో భోజనాన్ని పెడుతుండడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



జూలపల్లి కళాశాలలో భోజనాన్ని రుచి చూస్తున్న ఎమ్మెల్సీ (ఫైల్)

ఆన్‌లైన్‌లో భూ రికార్డులు సవరించాలి

▸▸ భూపరిపాలన సంచాలకులు కరుణ

పెద్దపల్లి, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్‌లోని భూ రికార్డులను అధికారులు త్వరగా సవరించాలని భూ పరిపాలన సంచాలకులు వాకాటి కరుణ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన భూశుద్ధీకరణ కార్యక్రమంపై ఆయా జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వం నిర్ధేశించిన సమయానికి భూశుద్ధీకరణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేశారని అధికారులను అభినందించారు. మాన్యువల్‌గా సవరించిన రికార్డుల ప్రకారం ఇంటర్‌నెట్‌లోని రికార్డులను సవరించాలని తెలిపారు. ప్రభుత్వం జనవరి 26 నుంచి రైతులకు నూతన పాస్‌పుస్తకాలు అందజేయడానికి నిర్ణయించిందని, ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు జనవరి 25 లోపు సవరించిన రికార్డుల ప్రకారం ఇంటర్‌నెట్‌లోని రికార్డులను సవరించాలని సూచించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ భూములు, వక్ఫ్‌భూములు, ఆసైన్డ్‌భూములు, అటవీ భూముల వివరాలను ఇంటర్‌నెట్‌లో నమోదు చేయాలన్నారు. రైతులకు పెట్టుబడి పథకం విజయవంతం కావడానికి లెక్కలు పక్కాగా ఉండాలని, భవిష్యత్‌లో భూముల క్రయవిక్రయాలు కోర్ బ్యాంకింగ్ పద్ధతిలో సులభంగా జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, ఆన్‌లైన్‌లో రికార్డులు పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా ఇన్‌చార్జి డీఆర్వో పద్మయ్య మాట్లాడుతూ జిల్లాలో ఎన్టీపీసీ స్వాధీనం చేసుకున్న గ్రామం మినహాయించి మిగిలిన అన్ని గ్రామాల్లో భూశుద్ధీకరణ పూర్తి చేశామని, జిల్లాలో 4,99,533.08 ఎకరాల భూమిని శుద్ధీకరణ సర్వే చేశామని, అందులో 4,71,776.27 ఎకరాల భూమి వివరాలను సవరించి యాజమాన్య హక్కులను కల్పించామన్నారు. 27,756.21 ఎకరాల భూమి కోర్టు కేసులు, కుటుంబ వివాదాలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో అశోక్‌కుమార్, తహసీల్దార్లు, మండల అధికారులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

నిత్యావసర ధరలకు అనుగుణంగా చెల్లించాలి

▸▸ డీఈఓకు వినతిపత్రం అందజేసిన మధ్యాహ్న భోజన వర్కర్లు

పెద్దపల్లి కల్చరల్, జనవరి 6: నిత్యావసర ధరలకు అనుగుణంగా పెరిగిన రేటు చెల్లించాలని కోరుతూ శనివారం డీఈవో వెంకటేశ్వర్‌రావుకు మధ్యాహ్న భోజన వర్కర్లు వినతి పత్రం అందించారు. గత 15 సంవత్సరాలుగా మెస్‌బిల్లులు, మార్కెట్‌లోని రేట్లకు అనుగుణంగా పెంచడం లేదని తెలిపారు. ప్రస్తుతం వారానికి మూడు గుడ్లతో పాటు వెజ్‌బిర్యాని పెట్టాలని సూచిస్తున్న ప్రభుత్వం, ఇంత తక్కు వ రేటులో ఎలా అందించాలో తెలుపాలని కోరారు. నూనె, కోడిగుడ్లు, గ్యాస్, అన్ని రకాల వస్తువులను ప్రభుత్వమే అందించాలన్నారు. కనీస వేతనం రూ.9 వేలు చెల్లించి ఆర్థికంగా ఆదుకోవాలని వారు కోరారు. ఆర్డీఓకు వినతిపత్రం అందించిన వారిలో మధ్యాహ్న భోజన వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు బండారి వసంత, ప్రధాన కార్యదర్శి పూసాల రమేష్, తీగల తిరుపతి, కట్కూరి స్వరూప, లంక విజయ, అంగడాల వెంకటేష్, గూట్ల మల్లేశ్వరి, రాజయ్య బీమోజు లలిత, సిరిసెట్టి తిరుపతి, ఎల్లమ్మ, యశోద తదితరులు ఉన్నారు.

దళితులపై దాడులను ఖండిస్తున్నాం..


▸▸ మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు మల్లయ్య



సమావేశంలో మాట్లాడుతున్న మల్లయ్య

పెద్దపల్లి టౌన్, జనవరి 6: మహారాష్ట్ర కోరెగావ్‌లో దళితులపై జరిగిన దాడిని ఖండిస్తున్నామని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు వెల్తురు మల్లయ్య పేర్కొన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పీష్వాలపై మహర్ సైనికుల విజయాన్ని మనువాదులు జీర్ణించుకోలేకనే దళితులపై దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాడుల్లో గాయపడ్డ దళితులపై కేసులు నమోదు చేయించడం ఎంత వరకు సబబు అన్నారు. బీజేపీ పాలిత ప్రాంతాల్లో తరచు దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో జాతీయ కార్యదర్శి గద్దల వినయ్ కుమార్, గడ్డం నారాయణ, గాదం శంకరయ్య, గుమ్మడి మల్లయ్య, సుద్దాల పంచశీల, వెల్తురు సదానందం, పసుల బాబు, మట్ట రాజయ్య, కల్వల మొగిలి, పర్శ విజయ్, బంద్ర అజయ్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు



	వెన్‌కాబ్	సుగుణ
ఫారం ధర	110.00	116.00
విత్‌స్కిన్	160.00	166.00
స్కిన్‌లెస్	190.00	200.00
బోన్‌లెస్	460.00	480.00

కోడిగుడ్ల ధరలు

రైతు ధర	(100)	420.00
రిటేల్	(100)	480.00

గర్రెపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విహారయాత్ర

సుల్తానాబాద్, జనవరి 6: మండలంలోని గర్రెపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు శనివారం నీరుకుల్లలోని మానేరు రంగనాయకుల స్వామి ఆలయానికి విహారయాత్రకు వెళ్లారు. నిత్యం తరగతి గదుల్లో, ఉపాధ్యాయుల బోధనలు, హోంవర్కులతో ఉండే వీరు మానసిక ఉల్లాసం, ప్రశాంతత, ఆధ్యాత్మికత కోసం రంగనాయకుల దేవాలయం పరిసర ప్రాంతంలో విహరించి సంతోషంగా గడిపారు. ఆలయ పరిసరాలలోని పచ్చని చెట్లు, మానేరు వాగులో నిర్మించిన వంతెన విద్యార్థులను ఆకట్టుకున్నాయి. మానేరు పరిసర ప్రాంతంలో విద్యార్థులు ఆటలు ఆడుతూ పాటలు పాడారు. సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామగిరి నర్సింగం, హెచ్ఎం తులా సుధాకర్‌రావు, సీఆర్పీ కిరణ్, ఉపాధ్యాయులు కవిత, త్రినాథ్‌రెడ్డి, అర్చన, రజిత, రమ, డీఎడ్ విద్యార్థులు ప్రకాష్, ప్రవీణ్, నవీన్, అశోక్‌లు పాల్గొన్నారు. పిల్లలు విహారయాత్రకు నిగమా ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో బస్సు ఏర్పాటు చేశారు.

'అధికారుల నిర్లక్ష్యంతోనే గ్యాస్ లీక్'

గోదావరిఖని, జనవరి 6: ఆర్‌జీ-1 జీడీకే వన్ ఇంక్లైన్‌లో అధికారుల నిర్లక్ష్యంతోనే గ్యాస్ లీక్ అయ్యిందని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ ఆరోపించారు. శనివారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ పంప్ ఆపరేటర్ గుర్తించకపోతే 170మంది కార్మికుల ప్రాణాలు ప్రమాదంలో పడేవన్నారు. సింగరేణిలో రక్షణ కొరవడిందని, యాజమాన్యం కనీసం రక్షణ త్రైపాక్షిక సమావేశాలు కూడా నిర్వహించడం లేదన్నారు. అధికారులు ఎవరూ గనుల్లోకి దిగడం లేదని, గనిలోని పరిస్థితులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. అధికారు లు రాజకీయాలు చేయడం తప్ప రక్షణపై చిత్తశుద్ధి లేదన్నారు.

ముఖ్యమంత్రి వాగ్దానాలు నెరవేర్చాలి

» ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలు » ఏఐటీయూసీ అధ్యక్షుడు గట్టయ్య

గోదావరిఖని, జనవరి 6: ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణి గుర్తింపు ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని ఏఐటీయూసీ అధ్యక్షుడు వై గట్టయ్య డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలు జరిగి మూడు నెలలు గడిచినప్పటికీ ఒక్క హామీకూడా నెరవేర్చలేదని, గుర్తింపు సంఘంగా కూడా నోరుమెదపడం లేదని ఆయన విమర్శించారు. హామీలు నెరవేర్చే వరకు దశలవారీగా ఆందోళనలు చేపడుతామన్నారు. దీనిలో భాగంగా ఈ నెల 11న అన్ని గనులు, డిపార్ట్‌మెంట్ల ఎదుట ధర్నా చేపడుతామని, 17న సింగరేణి వ్యాప్తంగా అన్ని జీఎం కార్యాలయాల ఎదుట ధర్నా, జీఎంలకు వినతి పత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు. ఈవిషయంపై కొత్తగూడెంలో గురువారం జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేసినట్లు గట్టయ్య చెప్పారు.

సమస్యలు పేరుకుపోవడం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. గుర్తింపు సర్టిఫికెట్ రాలేదనే సాకుతో టీబీజీకేఎస్ నాయకులు ముఖం చాటేస్తున్నారని గట్టయ్య ఆక్షేపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం గానీ, యాజమాన్యం గానీ స్పందించి సింగరేణిలో కారుణ్య నియామకాలు చేపట్టాలని, కొత్త బావులు ఏర్పాటు చేయాలని, అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లలో ఖాళీలను భర్తీ చేయాలని, క్యాడర్ స్కీమ్ అమలు చేయాలని, రిపేర్లు ఉన్న కార్మికులకు కోరుకున్న పేరు కొనసాగేలా తగిన చర్యలు చేపట్టాలని గట్టయ్య డిమాండ్ చేశారు. లేని పక్షంలో సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో నాయకులు మడ్డి ఎల్లయ్య, రాజరత్నం, జాకబ్, ప్రభుదాస్, గండి ప్రసాద్, రంగు శ్రీను, వెంకటరెడ్డి, పరమాత్మ, కనుకయ్య, మల్లేష్, రవీందర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గట్టయ్య

ఇరుగు.. పొరుగు..

'ల్యాంప్‌రూం మజ్దూర్లకు ప్రమోషన్లు ఇవ్వాలి'

కాకతీయఖని, జనవరి 6: ల్యాంప్ రూంలో పనిచేస్తున్న మజ్దూర్ కార్మికులకు పదోన్నతులు కల్పించాలని ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షుడు రత్నం సమ్మిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏరియాలో గనుల ల్యాంప్ రూంలో అనేక సంవత్సరాలుగా జనరల్ మజ్దూర్ కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు.

వారికి పదోన్నతులు కల్పించకుండా యాజమాన్యం వెట్టిచాకిరి చేయిస్తోందని ఆరోపించారు. ల్యాంప్ రూంలో అనేక ఖాళీలు ఉన్నాయని వాటిని అందులో పనిచేస్తున్న మజ్దూర్ కార్మికులకు పరీక్షలు నిర్వహించి పదోన్నతి కల్పించాలన్నారు. ఎంతోకాలంగా యాక్టింగ్ చేస్తున్న కార్మికులకు యాజమాన్యం న్యాయం చేయాలన్నారు. ఈ సమావేశంలో కొలిపాక నర్సింగరావు, దరియాసింగ్, అశోక్, ఐలుమల్లు, ఎల్లయ్య, రాయమల్లు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను నెరవేర్చాలి

కాకతీయఖని, జనవరి 6: సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల నేపథ్యంలో సీఎం కేసీఆర్ కార్మికులిచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సింగరేణి ఉద్యోగుల సంఘం, కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు కామెర గట్టయ్య డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు, గెలిచిన అనంతరం సీఎం కేసీఆర్ విలేకరుల సమావేశం పెట్టి పలు హామీలను వెంటనే నెరవేర్చనున్నట్లు ప్రకటించారని తెలిపారు. ప్రకటించి రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు వాటిని అమలులోకి తీసుకవచ్చిందిలేదన్నారు.

సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలకు సొంతింటి పథకం కోసం రూ. 10లక్షల వడ్డీలేని రుణం వెంటనే అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు దాసరి జనార్దన్, బాతాల రాజు, నామాల శ్రీనివాస్, బాబు, లింగయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టీపీపీలో 10 మెగావాట్ల సోలార్ ప్లాంట్

» దేశంలో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని నంబర్ 1గా నిలపాలి » విద్యుత్ అధికారుల సమీక్షా సమావేశంలో సీఎండీ ఎన్ శ్రీధర్



విద్యుత్ అధికారులతో శనివారం సమావేశమైన సింగరేణి సీఎండీ శ్రీధర్

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల జనవరి 6: మంచిర్యాల జిల్లాలోని 1200 మెగావాట్ల ఎస్‌టీపీపీలో 10 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని సింగరేణి సీఎండీ ఎన్ శ్రీధర్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. సంస్థను దేశంలో నంబర్ 1గా నిలపాలని ఈ సందర్భంగా ఆ అధికారులతో అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో ఏర్పాటు చేసిన థర్మల్ విద్యుత్ కేంద్రం అధికారులతో శ్రీధర్ సమీక్షించారు. డిసెంబరు నెలలో ఎస్‌టీపీపీ యూనిట్ - 1 వంద శాతం పీఎల్ఎఫ్, యూనిట్ - 2, 99 శాతం పీఎల్ఎఫ్ సాధించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ అధికారులను అభినందించారు.

దేశంలోని అత్యుత్తమ 25 ప్లాంట్ల జాబితాలో సింగరేణి నాలుగో స్థానం సాధించగలిగిందని, దీనిని మొదటి స్థానానికి తీసుకెళ్లాలన్నారు. ప్లాంట్ ప్రారంభమైన నాటి నుంచి తెలంగాణ రాష్ట్రానికి 10,658 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేశామన్నారు. వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్ అందిస్తున్న నేపథ్యంలో సింగరేణి బాధ్యత పెరిగిందన్నారు. 10 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన పనులను ఎస్‌టీపీపీలో వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో డైరెక్టర్ ఈఅండ్ఎంఎస్ శంకర్, చీఫ్ కోఆర్డినేటర్ ఎల్ లక్ష్మీనారాయణ, ఈడీ సంజయ్‌కుమార్‌సూర్, చీఫ్ ఓఅండ్ఎం జేఎన్ సింగ్, జీఎం ఎస్‌టీపీపీ బీ రాజేశ్, జీఎం ఎఫ్అండ్ఏ నర్సింగమూర్తి, జీఎం సివిల్ వసంతకుమార్ పాల్గొన్నారు.

విపత్తు నిర్వహణ శిక్షణలో పాల్గొన్న సింగరేణీయులు

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల జనవరి 6: విపత్తు నిర్వహణపై సింగరేణి ప్రాంతానికి చెందిన స్కౌట్స్‌కు హైదరాబాద్‌లోని దోమలగూడ స్కౌట్స్ ప్రధాన కార్యాలయంలో విపత్తు నిర్వహణపై శిక్షణ శిబిరాన్ని 3వ తేదీ నుంచి 5 వరకు నిర్వహించారు.

శిక్షణ శిబిరంలో సింగరేణి రెస్క్యూ సిబ్బంది వారికి శిక్షణ ఇచ్చారు. సింగరేణి పీఆర్ఓటీబీ మహేశ్, రెస్క్యూ బృందం లీడర్ మోహన్ తదితరులు ఇందులో పాల్గొన్నారు.

ఈ శిబిరంలో తెలంగాణ ప్రాంతంలోని వివిధ జిల్లాలకు చెందిన 69 మంది పాల్గొని శిక్షణ పొందారు. సింగరేణి జిల్లాల నుంచి 39 మంది పాల్గొన్నారు.


శిక్షణలో పాల్గొన్న సింగరేణీయులు

బిట్స్

తప్పిన భారీ ప్రమాదం

● గనిలో విడుదలైన కార్బన్ మోనాక్సైడ్

గోదావరిఖని, జనవరి 6: ఆర్‌జీ-1 ఏరియా పరిధిలోని జీడీకే వన్ ఇంక్లైన్‌లో శనివారం రెండవ షిఫ్టులో గ్యాస్ లీకైంది. గనిలోని 43వ లెవల్ నార్త్ వద్ద అకస్మాత్తుగా గ్యాస్ లీక్ కావడంతో ఫ్రీపిప్ప కార్మికులు అధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు గనిలో విధులు నిర్వహిస్తున్న 178 కార్మికులను బయటకు పంపించారు. 16సంవత్సరాల క్రితం డీపిల్లరింగ్ చేసిన 1ఏ, 4వ సీమ్ వద్ద నుంచి విషవాయువులు వెలువడుతుండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కార్బన్ మోనాక్సైడ్ పీపీఎం 50 దాటితే ప్రమాద స్థాయి కాగా గనిలో 22పీపీఎం కార్బన్ మోనాక్సైడ్ విడుదలైంది. సింగరేణి రెస్క్యూ సిబ్బంది గని వద్దకు చేరుకుని ఆపరేషన్ పనులను ప్రారంభించారు. వెలువడుతున్న విషవాయువులు గని అంతా వ్యాపించాయి.

దీంతో రెస్క్యూ సిబ్బంది విషవాయువులు విడుదల కాకుండా అడ్డుకోడులు కడుతున్నారు. రాత్రి గనిలో కార్బన్ మోనాక్సైడ్ పీపీఎం 12గా నియంత్రించారు. అధికారులు గనిలో నైట్ షిఫ్టు బంద్ ప్రకటించారు. ఆదివారం సెలవు దినం అయినప్పటికీ అత్యవసర పనులను నిలిపివేసి లే ఆఫ్ ప్రకటించే అవకాశం ఉంది. జీఎం విజయపాల్‌రెడ్డి, ఎస్ఓటూ జీఎం త్యాగరాజు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. గ్యాస్ లీక్ విషయం ముందుగా పసిగట్టడంతో భారీ ముప్పు తప్పినట్లు అయ్యింది. ఈ ఘటనతో పెద్ద ఎత్తున పోలీసులు గనివద్దకు చేరుకుని మోహరించారు. గ్యాస్ విడుదల పై ఎలాంటి ఆందోళన వద్దని అధికారులు, పోలీసులు కార్మికులకు తెలిపారు.

వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించిన ఎస్సార్పీ-1 గని

» శ్రీరాంపూర్ జీఎం సుభాని

శ్రీరాంపూర్, జనవరి 6: శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ-1గని తన వార్షిక లక్ష్యాన్ని 85 రోజుల ముందుగానే చేరుకుందని శ్రీరాంపూర్ జీఎం సుభాని పేర్కొన్నారు. శనివారం ఆయన ఎస్సార్పీ-1 గనిని సందర్శించి కార్మికులను అభినందించి మాట్లాడారు. గని వార్షిక ఉత్పత్తి లక్ష్యం 1.20 లక్షల టన్నులు కాగా ఈ నెల 5నాటికే 1,20,503టన్నులు సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఏరియాలోని అన్ని భూగర్భ గనుల్లో వార్షిక లక్ష్యాలు అధిగమించే దిశగా పయనిస్తున్నారన్నారు.

ఎస్సార్పీ-1గని గ్రేడియంట్ షైన్ అయినందున కార్మికులు, అధికారులు, సూపర్‌వైజర్లు సమష్టిగా లక్ష్యాన్ని నిర్దేశించుకుని వార్షిక లక్ష్యాన్ని ఆర్థిక సంవత్సరంలో ఇంకా 85రోజుల ముందుగానే అధిగమించారని, ఈ గని మూడేళ్లుగా లక్ష్యాలు అధిగమిస్తున్నదని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం సత్యనారాయణ, ఎస్సార్పీ గ్రూపు గనుల ఏజెంట్ విజయభాస్కర్‌రెడ్డి, డీజీఎం పర్సనల్ చిత్తరంజన్‌కుమార్, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, గని మేనేజర్ వెంకటరమణ పాల్గొన్నారు.

గత వైభవాన్ని చాటి చెప్పేలా అభివృద్ధి

» మంత్రి ఈటల రాజేందర్

» కోటిలింగాలలో బోటింగ్ ప్రారంభం

వెల్గటూర్, జనవరి 6: గత వైభవాన్ని చాటి చెప్పేలా కోటిలింగాలను అభివృద్ధి చేస్తామని ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. మండలంలోని కోటి లింగాలలో శనివారం బోటింగ్ ప్రారంభించారు. పర్యాటక శాఖ మంజూరు చేసిన బోట్లకు శాతకర్ణి, పులోమావిగా నామకరణం చేశారు. కోటిలింగాల శాతవాహనుల తొలి రాజధానిగా చరిత్రలో సుస్థిర స్థానం సంపాదించిందని, రానున్న రోజుల్లో కోటిలింగాలను పర్యాటక కేంద్రం గా అభివృద్ధి చేస్తామని అన్నారు.

కోటిలింగాలలో అతిథి గృహం, రెస్టారెంట్‌లు నిర్మించి మరిన్ని బోట్లు మంజూరు చేయడానికి కృషి చేస్తామని అన్నారు. తెలుగు మహా సభలో కోటిలింగాల, తెలుగు భాషకు పుట్టినిల్లులైన కరీం నగర్ గడ్డను ప్రస్తావించని కవి లేడని అన్నారు. ధర్మపురి, వేములవాడ, కొండగట్టు ఆలయాల అభివృద్ధికి సీఎం కృషి చేస్తున్నారని అన్నారు. చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ సూచించిన పనులకు నిధులు



మాట్లాడుతున్న మంత్రి ఈటల రాజేందర్

మంజూరు చేసి వందకు వంద శాతం పనులు చేపట్టి అభివృద్ధి చేసా_మని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్, ఐడీసీ చైర్మెన్ ఈద శంకర్ రెడ్డి, కొరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, జడ్పీ చైర్మెన్ తుల ఉమ, కలెక్టర్ శర త్, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ చంద్ర శేఖర్‌రావు, ఎంపీపీ శ్రీనివాస్‌రావు, జడ్పీటీసీ గంగుల పద్మ, సర్పంచ్ యా గండ్ల కవిత తిరుపతి, ఎంపీటీసీ శంకరయ్య, కోటి లింగాల ఆలయ చైర్మెన్ నారాయణరావు, ఏఎంసీ చైర్మెన్ ముల్కాల గంగారాం, ధర్మపురి ఆలయ చైర్మె న్ శ్రీకాంత్‌రెడ్డి, వెల్గ టూర్, ధర్మపురి పీఏ సీఎస్ చైర్మెన్లు పొనుగోటి రాంమోహన్‌రావు, బాది నేని రాజేందర్ నాయ కులు రమ ణారావు, గజ్జెల స్వామి, పత్తిపాక వెంకటేష్, గాజుల సతీష్, దొరిశెట్టి వెంకటయ్య, మూగల సత్యం, పడిదం నారాయణ పాల్గొన్నారు.

మంత్రికి ఘన స్వాగతం

మంత్రి ఈటల రాజేందర్, ఐడీసీ చైర్మెన్ ఈద శంకర్ రెడ్డి, చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్, జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, కోటి లింగాలకు చేరుకోగానే ఎంపీపీ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. ఆలయ పూజారులు నాగరాజు శర్మ, సంజీవ్ శర్మ, అన్వేష్ శర్మలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎంపీపీ శ్రీనివాస్‌రావు, ఆలయ చైర్మెన్ నారాయణరావు, ఈవో మారుతిలు స్వామివారి శేష వస్త్రంతో అతిథులను సత్కరించారు.

రాష్ట్రంలో ఇసుక మాఫియా రక్తపాతం సృష్టిస్తుంది

» ఇసుక మాఫియా డాన్ కేటీఆర్

» జేఏసీ నేతలు ఆగ్రహం

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల / తంగళ్లపల్లి జనవరి 6 : రాష్ట్రంలో ఇసుక మాఫియా రక్తపాతాని సృష్టిస్తుంది. ఇసుక మాఫియా అధిపత్యానికి నేరేళ్ల, సిద్ధిపేట తొవ్వగా మారింది. ప్రభుత్వం ఇసుక మాఫియా పక్షమా.... ప్రజల పక్షంగా నిలుస్తుందా తేల్చుకోవాలిని వామపక్ష పార్టీలు, జేఏసీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిరిసిల్ల మానేరు వాగు నుంచి వందలాది ఇసుక లారీలు హైదరాబాద్‌కు వెళ్తుండగా జరుగుతున్న ప్రమాదాలను ప్రశ్నించిన వారిపై పోలీస్ చర్యలు, ఇసుక లారీ ప్రమాదంతో మృతిచెందిన ఘటనలో అడ్డుకున్న నేరేళ్ల గ్రామస్థులు పోలీస్ చర్యకు గురైయిన వారికి భరోసాగా వామపక్ష పార్టీలు, జేఏసీ నేతలు శనివారం సిద్ధిపేట జిల్లా కేంద్రం నుంచి సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం నేరేళ్ల గ్రామం వరకు పాద యాత్ర నిర్వహించారు. పాదయాత్రకు అడుగడుగుఆ సంఘీ భావం పలికారు కొదండరాం పిల్లలతో పాటు పెద్దల వరకు అందరిని పలకరిస్తూ పాదయాత్ర కొనసాగించారు. ప్రజా కాళాకారులు ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తూ పాటలు పాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహి



సమావేశంలో మాట్లాడుతున్న జేఏసీ చైర్మన్ కొదండరామ్

రంగసభలో సీపీఐ, సీపీఐఎం, సీపీఐఎంఎల్, న్యూడెమోక్రసీ, ఎంసీపీఐ, పార్వర్డ్ బ్లాక్, ఆర్ఎస్పీ, టీజేఏసీ, టీపీఎఫ్, ఇతర ప్రజాసంఘాలు నేరేళ్లకు తరలివచ్చి నేరేల్ల బాధితులకు మేమున్నామంటూ భరోసా కల్పించారు. పాదయాత్రకు నాయకత్వం వహిస్తూ వచ్చిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి, సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీర భద్రం, టీజేఏసీ రాష్ట్ర చైర్మన్ ప్రొపెసర్ కొదండరాంలు ఇ సుక మాఫియా ఆగడాలపై అగ్రహాం వ్యక్తం చేస్తూ నేరేళ్ల బాధితులకు న్యాయం జరిగేవరకు పోరాటాన్ని కోనసాగిస్తామని స్పష్టం చేశారు. బాధితులను ఊరురా తీసుకోనివెళ్లి వారి బాధను తెలుపుతూ ప్రజలే ప్రశ్నించే విధంగా చేస్తామని హెచ్చరించారు. బహి రంగ సభ వద్ద బాధితులు తమ గోడును వెలబోసుకున్నారు. కేటీఆర్ అక్రమ ఇసుక ట్రాక్లను అడ్డుకుంటే తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని, మా ప్రాణాలు పోయినా కేసులు విరమించుకోమని అన్నారు. పాదయాత్రలో సీపీఐఎంఎల్ న్యూడోమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి రంగారావు, రాష్ట్ర కమిటీ సభ్యుడు చల పతిరావు, ఫార్వర్ట్ బ్లాక్ సురేందర్, తాండ్ర కుమార్, కృష్ణ, జేఏసీ చైర్మన్ బొజ్జ కనకయ్య. సీపీఐ జిల్లా కార్యదర్శి వేణు సీపీఎం కార్యదర్శ పంతం రవి, మల్లారెడ్డి, నరహరి, తాండ్ర కుమార్; బానయ్య, గుర్రం రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

త్యాగయ్యను స్మరించుకోవడం పూర్వజన్మ సుకృతం

» ఆలయ ఈవో దూస రాజేశ్వర్

» వేములవాడలో ఘనంగా శ్రీత్యాగరాజ ఉత్సవాలు ప్రారంభం

వేములవాడ, జనవరి 6: లయబ్రహ్మ శ్రీత్యాగరాజ స్వామివారిని స్మరిస్తూ ఆరాధనోత్సవాలు జరుపుకోవడం పూర్వజన్మ సుకృతమని వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి దూస రాజేశ్వర్ అన్నారు. వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో నాదబ్రహ్మ, లయబ్రహ్మ, సద్గురు శ్రీత్యాగరాజస్వామివారి 65వ ఆరాధనోత్సవాలను శనివారం ఆయన జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఆలయ ఈవో దూస రాజేశ్వర్ మాట్లాడుతూ సంగీత పితామహుడు శ్రీత్యాగరాజస్వామివారి ఆరాధనోత్సవాలను ప్రతి యేటా శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహించుకునే అదృష్టం లభించడం వేములవాడ ప్రజలకు వరమని అన్నారు. శాస్త్రీయ కళలకు ప్రాచుర్యం కల్పించేందుకు ఇలాంటి ఉత్సవాలు ఎంతో ఉపకరిస్తాయన్నారు. అంతకు ముందు ఆలయ స్థానాచార్యులు గోపన్నగారి శంకరయ్య ఆధ్వర్యంలోని అర్చకులు, వేద పండితుల బృందం స్వస్తి



త్యాగయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు



కోలాటమాడుతున్న మహిళలు

పుణ్యాహవచనము నిర్వహించిన అనంతరం శ్రీత్యాగరాజస్వామివారి చిత్రపటంతో మేళతాళాలు, కోలాటాల మధ్య పట్టణ వీధుల మీదుగా నగర సంకీర్తన గావిం చారు. మహిళలు, విద్యార్థులు కోలాటం ఆడి ఆకట్టు కున్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్ పర్సన్ నామాల ఉమ లక్ష్మీరాజం, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామ కృష్ణ, ఆలయ ఏఈవోలు ఉమారాణి, దేవేందర్, ఈఈ ఎం.రాజయ్య, ఉత్సవాల ఇన్‌చార్జి కొంటెకర్ల రామయ్యశర్మ, పూర్వ ధర్మకర్త నందిపేట సుదర్శన్‌యాదవ్, పట్టణ టీఆర్ఎస్ అధ్యక్షుడు పుల్కం రాజు, అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, శ్రీస్వామి వారి దర్శనం కోసం వేములవాడకు వచ్చిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ వేదిక వద్దకు చేరుకుని శ్రీత్యాగరాజస్వామివారి చిత్రపటానికి నివాళులర్పించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): కృషి రంగంలో లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.

మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మరమ్మతులకు, సమీక్షలకు అనుకూలం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంభాషణలు, మెయిల్స్ ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు. వినోదాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వస్తువుల కొనుగోలులో నాణ్యత గమనించాలి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకల్లో పాల్గొంటారు. సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనను ఉల్లాసంగా ఉంటుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అదనపు ఆదాయం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విరామ కాలక్షేలపాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సమావేశాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. రుణాలు మంజూరవుతాయి. చందాలు, విరాళాలకు ఖర్చు చేస్తారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): స్నేహానుబంధాలు బలపడతాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



మోటార్ సైకిల్ సూపర్‌మెన్!

సర్కస్ ఫీట్లను నేల మీద చేసే వారిని చూస్తున్నా.. అమ్మో అనిపిస్తుంది! అవే సర్కస్ ఫీట్లను 20 నుంచి 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో బైక్‌తో చేస్తే! ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు ఆకాశంలో కలిసిపోతాయి.

బోల్డ్‌డాగ్స్ ఎఫ్‌ఎంఎక్స్.. బ్రిటిష్ ఫ్రీస్టైల్ మోటో క్రాస్ స్టంట్ టీమ్ ఇది. వీరంతా ఎన్నో సంవత్సరాల నుంచి బైక్‌లతో రకరకాల సాహసాలు చేస్తూ ప్రేక్షకులకు వినోదం పంచుతున్నారు.. ఒకదాని తరువాత మరొకటిగా ప్రపంచ రికార్డులను బద్దలు కొడుతున్నారు.


ఇటీవల బ్రిటన్‌లోని సీబీబీసీ ఛానెల్లో అఫీషియల్లీ అమేజింగ్ అనే టీవీ షో ప్రసారమైంది. ఆ షో కోసం నిర్వహించిన ఫ్రీస్టైల్ బైక్ రైడర్ పోటీల్లో బ్రిటన్ నుంచి అనేక జట్లు పాల్గొన్నాయి. బోల్డ్‌డాగ్స్ టీమ్ కూడా పాల్గొని విజేతగా నిలిచింది. బైక్‌లతో ఆ జట్టు గాల్లో ఎగురుతూ చేసిన విన్యాసాలతో ప్రేక్షకుల రోమాలు నిక్కబొడుచుకున్నాయి. బైక్‌తో కలిసి గాల్లో బంతిలా గింగిరాలు కొడుతున్న స్టంట్‌మాన్‌లను చూసి ప్రేక్షకులు విస్తుపోయారు. కొన్ని క్షణాలపాటు బైక్‌హ్యాండిల్‌ను వదలి రెండుచేతులతో సీటును పట్టుకోని గాల్లో వేలాడటం, మళ్లీ హ్యాండిల్‌ను పట్టుకోవటం, 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో దూసుకెళుతున్న బైక్‌మీద పాదాలతో నిలబడటం, బైక్‌ను పూర్తిగా వదిలి గాల్లో ఎగిరి మళ్లీ పట్టుకోవటం, బైక్‌తో సహా గాల్లో సున్నా ఆకారంలో గుండ్రంగా తిరగటం, జట్టు మొత్తం వరుసగా ఒకరి తరువాత మరొకరు గాల్లోకి ఎగురుతూ విన్యాసాలు చేయటం లాంటి రకరకాల సాహసాలకు కొదవే లేదు.



అయితే ఈ సాహసాలు చేయటంలో అంతులేని రిస్క్ దాగి ఉంది. అయినా అవేవి పట్టనట్టు బ్రిటన్‌కు చెందిన బోల్డ్‌డాగ్స్ ఎఫ్‌ఎంఎక్స్ టీమ్‌సభ్యులు అలా అలా...గాల్లో తేలిపోయారు. ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు గాల్లో దీపాలే. అయితే వీరంతా సుశిక్షితులు. ఈ కళలో బాగా తర్ఫీదు పొందారు. కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా సాహసాలు చేస్తుంటారు. అయినా కొన్నిసార్లు చేతులు, కాళ్లు విరిగాయి. అయినా వారు దీన్ని మానలేదు. సాహసమే జీవితం అంటున్నారు.



పజిల్ పూరించండి



జనరల్ నాలెడ్జ్

అద్వైత సిద్ధాంత కర్త ఎవరు?

పద్యం

విద్యలేనివాడు విద్యాధికుల చెంత
నుండినంత పండితుండు కాడు
కొలని హంసలకడం గొక్కెర యున్నట్లు
విశ్వదాభిరామ వినురవేమ.

భావం: కొలనులో హంసల నడుమ కొంగ ఉన్నా, దాని జాతి భేదం గుర్తింపబడినట్లే, విద్యావంతుల మధ్య అవివేకి ఉన్నా వానికి వివేకం కలుగదు.

పొడుపు కథ



అడవిలో పుట్టింది
అడవిలో పెరిగింది
వంటినిండా గాయాలు
కడుపునిండా రాగాలు

పదాలు కనుక్కోండి




l	c	b	s	u	n
h	a	o	m	l	y
e	r	a	u	i	p
a	r	t	i	a	p
r	o	l	j	n	u
t	t	i	t	s	p

జవాబులు

జనరల్ నాలెడ్జ్ : శంకరాచార్యులు
పొడుపు కథ : పిల్లనగ్రోవి
పజిల్ పూరించండి : 0
(టాప్ నుంచి 9 x 8 =72, 72 x 8 = 576, 576 x 8 = 4608)
జంబ్లింగ్ వర్డ్స్
1. STATUS
2. STORIES
3. ACTIVE
4. SHORTLY
5. REPORT

తేట తెలుగు

దోషము = పొరపాటు
మాసము = నెల
భంగము = ఆటంకం




నోరు తిరుగుతోందా?



FUZZY WUZZY WAS A BEAR
FUZZY WUZZY HAD NO HAIR
SO, FUZZY WUZZY
WASN'T REALLY FUZZY,
WAS HE?

బొమ్మ గీయండి



జంబ్లింగ్ వర్డ్స్

1. TASTSU ....
2. TSOIERS ....
3. TIACVE ....
4. SOHTLRY ....
5. PORRET ....

ఆణిముత్యం

ఇవ్వడం నేర్చుకో, తీసుకోవడం కాదు. సేవ అలవరచుకో, పెత్తనం కాదు.

దారి కనుక్కోండి



బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రణాళిక

కోల్‌సిటీ, జనవరి 6: రామగుండం పోలీస్ కమిషరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు పకడ్బందీ ప్రణాళిక చేపట్టినట్లు అడిషనల్ డీసీపీ (లాఅండ్ఆర్డర్) రవికుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం తన కార్యాలయంలో పోలీస్, చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ డీడబ్ల్యూఓ రాహుల్‌ఖాన్, డీసీపీఓ ఆనంద్, శాంత, ఎస్‌ఐలు వెంకటేశ్వర్లు, రాజేంద్రప్రసాద్, గంగరాజుగౌడ్, దేవేందర్‌లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు స్మైల్ ఫేస్-4 కార్యక్రమంలో ఐదు టీ ములను ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ఐదు సబ్ డివిజన్ల నుంచి ఐదు టీములను ఏర్పాటు చేసి ఎస్‌ఐ స్థాయి అధికారులను నియమించినట్టు తెలిపారు. హోటల్స్, ఇటుక బట్టీల్లో, వ్యవసాయ పనుల్లో బాల్యం కరిగిపో తుందని, మరి కొందరు బిక్షాటన చేస్తూ గడుపుతున్నారని, తప్పిపోయిన పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించడం, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలిస్తాన్నారు. పిల్లల సమాచారం తెలుపడానికి డీడబ్ల్యూఓ రాహుల్‌ఖాన్ సెల్ నెం.9618404384కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.


మాట్లాడుతున్న డీసీపీ (లాఅండ్ఆర్డర్) రవికుమార్